www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 82 | మంగళవారం 31, డిసెంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# తెలంగాణ ఆత్మబంధువు

- భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం
- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు
- మన్మోహన్ ప్రధానిగానే తెలంగాణ సాకారం



దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు.



వార్త 2లో

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి



మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తి ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు.

వార్త 2లో



## సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి

- మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం
- ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి

వార్త 2లో

## మల్లన్న సేవలో గవర్నర్ సతీమణి

నంద్యాల, అక్షిత ప్రతినిధి :

శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సతీమణి సుధాదేవ్ వర్మ సోమవారం దర్శించు కున్నారు. ముందుగా గవర్నర్ భార్యకి శ్రీశైలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఆలయ మర్యాదలతో వేద పండితులు, అర్చక స్వాములతో ఘన స్వాగతం పలికారు. అలాగే ఆలయ ప్రాంగణంలో సందర్శించిన అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనము చేయగా ఆలయ ఈవో స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని గవర్నర్ సతీమణి కి అందజేశారు.





## మన్మోహన్‌సింగ్ అస్తికలను యమునా నదిలో కలిపిన కుటుంబ సభ్యులు

మన్మోహన్ అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు.

వార్త 2లో



## రైతుబంధు ఇవ్వాలన్న కనీస సోయి కాంగ్రెస్‌కు లేదు

వార్త 2లో

రైతు కూలీలకు సాయం చేస్తానని మాట మార్చిండ్రు
రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు
ప్రతీ ఐదు గంటలకొక మహిళ కిడ్నాప్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి



పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా
కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

వార్త 2లో

## తెలంగాలో పదిమంది ఐపిఎస్‌ల బదిలీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.

## నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

### 3న ప్రారంభించనున్న సిఎం రేవంత్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రతిష్టాత్మక అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు. కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం. నుమాయిష్‌కు.. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతి లభించింది. ప్రతి సంవత్సరం కనీసం 25 లక్షల మంది సందర్శకులు ఈ ప్రదర్శనకు తరలివస్తుంటారు. షెడ్యూల్ ప్రకారం ఏటా 46 రోజుల పాటు సాగే ఈ ప్రదర్శన ఈసారి 44 రోజులే జరగనుంది. ఇప్పటికే నాంపల్లి గ్రౌండ్స్‌లో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు నిర్వాహకులు.



## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం

వార్త 2లో

## అల్లు అర్జున్ బెయిల్‌పై తీర్పు వాయిదా



హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో సినీనటుడు అల్లు అర్జున్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై విచారణ నాంపల్లి కోర్టులో నేడు ముగిసింది. నిందితుడుకి బెయిల్ ఇవ్వొద్దంటూ చిక్కడపల్లి పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. అయితే అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు బెయిల్ మంజూరు చేయాలంటూ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలను ముగించిన కోర్టు.. తీర్పును జనవరి 3కి వాయిదా వేసింది.ఇది ఇలా ఉంటే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి న్యాయస్థానం 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఈనెల 27న రిమాండ్ ముగియగా అదే రోజు ఆయన వర్చువల్గా కోర్టుకు హాజరయ్యారు. ఇక ఈ కేసుపై విచారణ జనవరి 10వ తేదిన జరగనుంది..

# సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి

## మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం

## ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్ర్రో÷ల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# మన్మోహన్‌సింగ్ అస్తికలను యమునా నదిలో కలిపిన కుటుంబ సభ్యులు

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తాజాగా మన్మోహన్ అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్ను కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు. మన్మోహన్ సింగ్ సతీమణి, ముగ్గురు కుమార్తెలు, ఇతర కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మారకాన్ని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అనువైన స్థలాన్ని త్వరలోనే నిర్ణయిస్తామని పేర్కొన్నది. కాగా, స్మారక నిర్మాణం జరగనున్న స్థలంలోనే అంత్యక్రియలు జరపాలని అంతకుముందు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మన్మోహన్ అంత్యక్రియలు, స్మారకానికి స్థలాన్ని నిర్ణయించకుండా బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే దేశ తొలి సిక్కు ప్రధానమంత్రిని అవమానిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

# రైతుబంధు ఇవ్వాలన్న కనీస సోయి కాంగ్రెస్‌కు లేదు

**రైతు కూలీలకు సాయం చేస్తానని మాట మార్చిండ్రు**

**రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు**

**ప్రతీ ఐదు గంటలకొక మహిళ కిడ్నాప్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా చూసుకున్నారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం.. ఇప్పటికీ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని.. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని.. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా.. ఏం చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణమని.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని.. తుపాకీ మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని.. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు మాత్రం విడుదల చేసిందని.. రైతులను నరకయాతన పెట్టడానికి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం రీసర్వే చేసే ముందు భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని.. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. రాబోయే రోజులు బీఆర్ఎస్‌వేనని.. నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని.. జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరని.. ఎంపీ ఉన్నా లేనట్లే.. ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారన్నారు. నిజామాబాద్‌కు ఆరు నెలల నుంచి పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని.. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదన్నారు. ఎస్సారెస్పీ నుంచి నిజామాబాద్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదన్నారు. మేడిగడ్డ విషయంలో కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న పిచ్చి ప్రయత్నంతో ఎస్సారెస్పీని ఎండబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. షబ్బీర్ అలీకి నిజామాబాద్‌పై ఆలోచన లేదని, పట్టిలేదన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతోందని.. ఇప్పుడు మైనింగ్ శాఖ ఆదాయం తగ్గిందన్నారు. కాంగ్రెస్ నాయకుల ఆదాయం పెరిగిందని.. ఇసుకు దోపిడీని అడ్డుకుంటామన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి 3 లక్షల 79 మంది బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం 2 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని.. నిజామాబాద్ జిల్లాలో ఇంకా లక్షా 2 వేల మందికి, కామారెడ్డి జిల్లాలో 75 వేల మందికి రుణమాఫీ కాలేదన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని.. తక్షణమే నిధులు విడుదల చేసి%ూ% వర్సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కమిటీలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్‌లో హైడ్రా పెట్టినట్టు నిజామాబాద్‌లో నిద్రా పెడుతామని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం దారుణమన్నారు. బుల్డోజర్‌తో ప్రజల ఆస్తులు కూలగొడుతామని హెచ్చరిస్తున్నారని. ఊరుకోబోమని హెచ్చరించారు.

# తెలంగాణ ఆత్మబంధువు

## భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం

## ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్

## మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991–96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004–14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ‚÷నాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం‘ అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు‘ అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

# మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

## రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి

## మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్నతీర్మానానికి ఆమోదం

## పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండాసింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం అని అన్నారు. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు.

# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

**అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

**ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన ఎప్పుడు నిరాడంబరంగా జీవించేవారని.. పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని .. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మో హన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్ తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చరని చెప్పారు. గ్లోబలైజేషన్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం. ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్దపీట దక్కిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ 90 ఏళ్ల వయసులో వీల్ ఛైర్ లో వచ్చి రాజ్యసభలో ఓటు వేశారని గుర్తు చేశారు పొన్నం. దేశంలో 72 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. మన్మోహన్ సింగ్ హైదరాబాద్ కు ఓఆర్ఆర్, మెట్రో రైల్ ప్రాజెక్టులు ఇచ్చారని గుర్తు చేశారు పొన్నం.

# రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

**పుష్ప–2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా**

**కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్**

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప –2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చేడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మీషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమీషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యం.?? : కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వానికి గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యమో అర్థం కావడం లేదని, బీఆర్ఎస్ పాలనలో గురుకులు ఒక వెలుగు వెలిగితే ఇప్పుడు అంధకారంలో మగ్గుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్లలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగిన గురుకులాల గౌరవం.. ఏడాదిలో ఎందుకు పడిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా అని మండిపడ్డారు. ఇది కక్ష, శిక్ష్యా లేక నిర్లక్ష్యమా అని ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. మండలానికి ఒక్క గురుకుల పాఠశాలకు మాత్రమే పరిమితం చేసే కుట్ర దాగి ఉందా అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రులలో అభద్రతా భావం పెంచుతున్నారా అన్నారు. ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థుల

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు ప్రకటన వచ్చేంతవరకు ఒక్క ఇటుకను కూడా పేర్చనీయం

## పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీనీ రామన్నపేట ప్రాంతంలో నెలకొల్పబోమని ప్రకటన వచ్చేంతవరకు ప్రతిపాదిత స్థలంలో ఒక ఇటుకను కూడా పే పేడ్చనీయబోమని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ మహమ్మద్ రెహాన్ పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు తేల్చి చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని జెపి గార్డెన్స్ లో పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధాని గ్రూప్ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రామన్నపేట ప్రాంతంలో నెలకొల్పాబోమని ప్రకటించేంతవరకు ఫ్యాక్టరీ రద్దు కోరుతూ నిరంతరంగా ఉద్యమాలు నిర్వహించేందుకు రూపకల్పన చేసినట్లు వారు తెలిపారు.సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేసుకోకుండా లాజిస్టిక్ పార్క్, డ్రైఫ్రోట్ పేరుతో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టిన అడ్డుకుంటామని వారు అన్నారు. త్వరలోనే నిరంతర ఉద్యమాలకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని వారు తెలిపారు. శాంతియుతంగా వివిధ ప్రజాస్వామ్య పద్ధతులలో, వివిధ రూపాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ ఉద్యమాలకు పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఆర్థిక బలవంతుడైన అధాని మన ప్రాంతంలో అంబుజా సిమెంట్ కంపెనీని నెలకొల్పి ప్రజల ఆరోగ్యంను, మన బ్రతుకులను, మన ఉనికిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాడని ప్రజలందరం ఏకమై ప్రజా బలంతో తిప్పి కొడదామని పిలుపుని చ్చారు. ప్రజలు గాలి మాటలను నమ్మ వద్దని, ధైర్యంతో, ఐక్యమత్యంతో ముందుకు సాగుదామని అన్నారు. ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ వేదికనాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎర్ర రమేష్ మీర్జా ఫజల్ బేగ్, ఎండి జమీరొద్దీన్, బావండ్లపల్లి బాలరాజు, బడుగు రఘు,ఎండి నాసర్, కొమ్ము శేఖర్, ఆముద లక్ష్మణ్, చిందం ఉమాకాంతం, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య నగర్ లో అర్హులైన వారికి ఆరు గ్యారెంటీల పథకాలు అందేలా కృషి చేస్తాం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న అదిత్యనగర్ కి చెందిన అర్హులైన నిరుపేద ప్రజలకి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలుకు మధాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ కాలనీ లో మహిళలు, యువకులు సమావేశం ఏర్పాటు చేసి వారినుండి దరఖాస్తులను స్వీకరించి సంభందిత అధికారులకి అందజేసి ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులకు అందేలా శాయశక్తులా కృషి చేస్తామని ఈ సందర్భంగా నగేష్ నాయక్ తెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన డి. నగేష్ నాయక్ ను ఆదిత్యనగర్ కి చెందిన మహిళలు,యువత శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మునాఫ్, రహీమ్, చాంద్, హస్సన్, షమీ,ఫాతిమా, పెద్ది శెట్టి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఓటరు జాబితా ప్రచురణ...!

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఓటరు జాబితాను ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబితాను రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచామని వివరించారు.జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు తమ వివరాలను సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# "సేవ" కు మనసు ప్రధానం

**ఘనంగా జరిగిన లయన్స్ శీలా రీజియన్ మీట్...**

**ఉత్తమ క్లబ్ అవార్డు పొందిన జనగామ డైమండ్స్**

**బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు సాదించిన జనగామ ఆబాద్...**

**లయన్ ఆఫ్ ది రీజియన్ అవార్డు పొందిన రాజశేఖర్ రెడ్డి....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**







సమాజంలోని అవసరార్థులను ఆదుకోవడానికి మనసు ప్రధానమని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి జనగామ బాలాజీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన లయన్స్ శీలా రీజియన్ మీట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రీజియన్ చైర్మన్ లయన్ కలువల భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అవసరార్తులను ఆదుకోవడంలో మనసున్న మహానుభావులు లయన్స్ అని... విశ్వవ్యాప్తంగా వారు అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ప్రత్యేకించి లయన్స్ సంస్థ విశ్వవిప్తంగా చేపట్టిన 8 సేవా కార్యక్రమాలలో మధుమేహం ఉండడం చెప్పుకోదగిన విషయమని అన్నారు. లయన్స్ క్లబ్బులు మరింత ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఈ మహమ్మారి మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన సంగతి అందరికీ తెలిసిందేనని, దీనిని నివారించలేకపోయినా అరికట్టడంలో లయన్స్ పాత్ర ప్రముఖంగా ఉండాలని ఆయన కోరారు. రీజియన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతంలోని లయన్స్ క్లబ్బులు చేస్తున్న సేవా కార్యక్రమాలను వారి ప్రదర్శించిన బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా తిలకించిన శ్రీనివాస్ రెడ్డి క్లబ్బుల సారథులను అభినందించారు. ముఖ్య అతిథిని రీజియన్ సలహాదారు పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, రీజియన్ చైర్మన్ ను పూర్వ రీజియన్ చైర్మన్ సి ఉపేందర్ రెడ్డి సభకు పరిచయం చేసారు. ఈ సందర్భంగా ప్రచురించిన అగ్రగామి ప్రత్యేక సంచిక ను శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. క్లబ్ ల పనితీరు విశ్లేషిస్తూ రీజియన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి కీలకోపన్యాసం చేశారు. విశిష్ఠ అతిథులు గా పాల్గొన్న గ్లోబల్ యాక్షన్ టీం సేవల విభాగం మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, కౌన్సిల్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ వంగాల గోపాల రెడ్డి మాట్లాడుతూ రీజియన్ ప్రాశస్త్యం గురించి మాట్లాడుతూ రీజియన్ మీట్ తర్వాత కూడా చురుకుగా పని చేసి జిల్లా స్థాయి అవార్డులు పొందాలని సూచించారు. గతంలో రీజియన్ చైర్మన్ గా సేవలందించిన పూర్వ చైర్మన్ ల సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించారు. గత ఆరు నెలలుగా క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ అవార్డులు ప్రదానం చేశారు. ఉత్తమ క్లబ్ అవార్డు జనగామ డైమండ్స్, ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు జనగామ ఆబాద్, ఉత్తమ అధ్యక్షునిగా శివరామకృష్ణ, కార్యదర్శిగా బాలకృష్ణ, కోశాధికారి గా పి. సురేష్ కుమార్, ఉత్తమ జోన్ ఛైర్మన్ లు గా బి. వేణుగోపాల్, శ్రీభాష్యం రఘు, లయన్ అఫ్ ది రీజియన్ అవార్డు కె. రాజశేఖర్ రెడ్డి కి లభించాయి. ఈ వేడుకలో పాల్గొన్న వారిలో బెస్ట్ డ్రెస్డ్ కపుల్ అవార్డు కలువల శశికాంత్ రెడ్డి – రెబెకా దంపతులకు, బెస్ట్ డ్రెస్డ్ కబ్ అవార్డు కె. భావన కు లభించాయి. రీజియన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి దంపతులను ఆయన సహచర రీజియన్ చైర్మన్ లు పెద్ది రేవతి, జె. రాజిరెడ్డి, డా. జి. సురేష్ కుమార్. శీహెచ్ రవీందర్ రెడ్డి, ఆర్. వెంకట్ రెడ్డి లు గజమాల జ్ఞాపికతో సన్మానించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలుపుతూ వైస్ జిల్లా గవర్నర్ లు డా. చంద్రశేఖర్ ఆర్య, ఎన్. సుధాకర్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా. కె. రాజేందర్ రెడ్డి, పాట్లపల్లి శ్రీనివాస్ రావు, తమ్మెర లక్ష్మీ నరసింహ రావు, ముచ్చా రాజిరెడ్డి, కే. బిందు, రీజియన్ కార్యదర్శి కన్న శ్రీనివాస్, జిల్లా నాయకులు డా. డి. అజిత్ కుమార్, పి. హరికిషన్ రెడ్డి, ఆర్. రమణా రెడ్డి, పెద్ది వెంకటనారాయణ గౌడ్, టి. వెంకట్ రెడ్డి మాట్లాడారు. తొలుత రీజియన్ ప్రథమ లయన్ లేడి శీలా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా రీజియన్ మీట్ చైర్మన్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. డి. లవకుమార్ రెడ్డి స్వాగతం పలికారు. కార్యక్రమ వ్యాఖ్యాత గా లయన్ పెండెం వేణుమాధవ్ రావు వ్యవహరించి ఆహ్లాదభరితంగా జరిగిన ఈ వేడుకలో రీజియన్ మీట్ కార్యదర్శి డా. ఎం. బుచ్చిరెడ్డి, కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, కోఆర్డినేటర్ లు వి. ప్రసాద రావు, ఏ. రాఘవ రావు, జిల్లా అదనపు కార్యదర్శులు పబ్బ చంద్రశేఖర్, శ్రీరాం శ్రీనివాస్, కుర్రిముల యాదగిరి, గంగిసెట్టి ప్రమోద్ కుమార్, అల్లాడి ప్రభాకర్, నాగబండి రవీందర్, ఎం. అశోక్, హోస్ట్ క్లబ్ ముత్తారం అధ్యక్షుడు బడికే సోమయ్య, కార్యదర్శి కునూరి పాల్గొన్నారు.

# న్యాయం శాంతి కోసం ముస్లిములు ముందుకు రావాలి




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సమాజంలో న్యాయం శాంతి స్థాపన కోసం ముస్లిములు మందుకు రావాలని జమాతె ఇస్లామీ హింద్( జే ఐ హెచ్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ అజాహరుద్దిన్ పిలుపునిచ్చారు. స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.శాంతియుత న్యాయవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే మనకు ఉన్నతమైన నైతిక స్వభావం అవసరం ఇస్లాం పట్ల సానుకూల ప్రజాభిప్రాయాన్ని ఏర్పరచడానికి గల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముస్లింలు ఇతర వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ వారి మధ్య ఐక్యత ఉండాలని దాని ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుతం ఈ వర్గాలు క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అయితే కఠినమైన దశలను అధిగమిస్తేనే విజయాలు సొంతమవుతాయని చెప్పారు. పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా చింతించకుండా వాటిని సవాల్గా తీసుకొని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మజిద్ రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్ ఇంద్రనగర్ అధ్యక్షులు నిజాముద్దీన్ ఇస్లాంపేట అధ్యక్షులు షేక్ రఫీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ ఖిల్లా ఇంద్రనగర్ ఇస్లాంపేట అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ హుస్సేన్ బీ ఖాసిమ షాహిన్ సభ్యుల అబ్దుస్ సుబూర్ అబ్రార్ అలీ అక్బర్ మూసా షేక్ హసన్ మియా అబ్దుల్ ముజీబ్ అబ్దుల్ రజాక్ గౌస్ ఇలియాస్ షెక్ మలిక్ ఫయాజ్ యంపిజె జిల్లా అధ్యక్షులు ఖాసిం కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామస్తుల సహాయంతో సాంబయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి :**

మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తిని సాంబయ్య గత 10 రోజుల క్రితం మృతి చెందాడు. సాంబయ్య నిరుపేద కుటుంబానికి చెందినవాడనీ గ్రామ యువకులు గ్రామస్తుల సహాయంతో గూగుల్ పే,ఫోన్ పే ద్వారా వచ్చిన 56000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సహాయం చేసిన గ్రామస్తులకు సాంబయ్య కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆరూరి నరేష్, మద్దెల వెంకన్న, కలగొని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు అ సౌకర్యం కలిగించిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శాలిగౌరారం ఎస్ ఐ. డి. సైదులు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ల్ ఎస్ ఐ సైదులు మాట్లాడుతూ నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్యేశ్యం తో పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. న్యూఇయర్ సందర్భంగా అతి వేగంగా వాహనాలను నడిపేవారు, ట్రిబుల్ రైడింగ్ లు చేసే వారికి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు. 31 వ తేదీ అర్ధరాత్రి 12 గంటల తరువాత ఎవరైనా రోడ్ల పై తిరుగుతూ ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తే న్యూసెన్స్ కేసులు నమోదు చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ సైదులు తెలిపారు.




# ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరి చేయాలి

**–సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి**

**– పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ జీపీఎఫ్ మెడికల్ బిల్లులను వెంటనే మంజూరి చేయాలని ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను తక్షణమే మంజూరి చేయాలని పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పిఆర్టియు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం సాయంత్రం ఖమ్మం సంఘ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పెద్ద మనసుతో పరిష్కరించి వారి సమ్మెను విరమింపజేసే విధంగా ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకోవాలని తీసుకోవాలని కోరారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇప్పించడం ఇతర సమస్యల పరిష్కారానికి పిఆర్టియు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. పెండింగ్ డిఏ లు పిఆర్సి ని మంజూరీ చేయాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖమ్మం– నల్గొండ– వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నానని ఉపాధ్యాయులు అధ్యాపకులు నన్ను ఆదరించి ఎమ్మెల్సీగా మండలికి పంపితే సిపిఎస్ రద్దు హెల్త్ కార్డ్స్ మంజూరి ఏకీకృత్ సర్వీసెస్ రూల్స్ సాధనతదితర సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాస పత్రిక సబ్ ఎడిటర్చిత్తలూరి ప్రసాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి విజయ అమృత కుమార్ ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు రెబ్బా శ్రీనివాసరావు రాయల నరసింహారావు పుట్లూరి వెంకటేశ్వర రెడ్డిహరిత పిల్లి సురేష్ నాయకులు రత్నకుమార్ పాపారావు జయమ్మ, లింగం సతీష్ సోమల సుజాత సంగిరెడ్డి అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




# పోచన్నపేట పాఠశాలలో సోషల్ టాలెంట్ టెస్ట్ లు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం... మండల శాఖ అధ్యక్షులు గట్టు రామచంద్రం ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఇర్రి వెంకటరెడ్డి హాజరయ్యారు. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అభిప్రాయపడ్డారు. పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించడానికి ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. బచ్చన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం బి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... సాంఘిక శాస్త్రంలో విద్యార్థులు మంచి ప్రావీణ్యత ను కలిగి ఉంటే భావిభారత పౌరులుగా తీర్చిదిద్దబడి దేశ అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి బహుమతులను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ శ్రీ నరేందర్ రెడ్డి సహకారంతో అందించారు. ట్రస్టు జనగామ జిల్లా ప్రతినిధి గొట్టె కనకయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుంది అని, విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిప్రాయ పడ్డారు. విజేతలుగా ప్రథమ బహుమతి విగ్నేష్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పడమటి కేశవాపూర్, ద్వితీయ బహుమతి భార్గవి, ఆశ్రిత లు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పోచన్నపేట గా... తృతీయ బహుమతి కృష్ణ తేజ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బచ్చన్నపేట, బి. సుప్రియ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొన్నే లు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు డివిఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు కనకయ్య, ఝాన్సీ లక్ష్మి, ప్రభావతి, అశోక్, బాలరాజులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# మన్మోహన్ వ్యక్తిత్వం, లౌకిక నిబద్ధత

## సంపాదకీయం...

రాజకీయ విభేదాలను మించి అసహన దూషణలు తాండవిస్తున్న ఈ రోజుల్లో కూడా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు దేశం ఏకోన్ముఖంగా జోహారులర్పించింది. ఆయనను పితామహుడుగా చెప్పే సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్‌పిజి) విధానాలతో గట్టిగా విభేదించి పోరాడే వామపక్షాలు కూడా ఆయన లౌకిక నిబద్ధతను గౌరవించాయి. దేశానికి మేలు చేసేవిగా తను నమ్మిన విధానాలనే ఆయన అనుసరించారని, వ్యక్తిగా ఆయన నిబద్ధత ప్రశ్నించడానికి వీలు లేనిదని పేర్కొన్నాయి. ఆ కార్పొరేట్ విధానాలకు తన మత రాజకీయాలు జోడిస్తూ కాంగ్రెస్‌ను బద్ధ శత్రువుగా పరిగణించే బిజెపి నేతలూ ఆర్థిక రంగంలో మన్మోహన్ ముద్రను కీర్తిస్తున్నారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు విధానాలు 'మన్మోహనామిక్స్' అనే పేరు పెట్టారు గాని నిజానికి వాటిని స్పష్టమైన చారిత్రక నేపథ్యంలోనే చూడవలసి వుంటుంది. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమవడం, పివి నరసింహారావు ప్రధాని పదవి చేపట్టడం కాస్త అటూ ఇటూగా జరిగాయి. భారత పాలకవర్గాలు అప్పటివరకూ కొన్ని తేడాలతో అనుసరిస్తూ వచ్చిన అలీన, స్వావలంబన విధానాల నుంచి విడగొట్టుకోవడానికి సిద్ధమన్నారు. కార్పొరేట్ ప్రైవేటీకరణ విధానాల వైపు మరలే ఆ ప్రక్రియను అమలు చేయడానికి అటు పి.వి తో పాటు ఇటు మన్మోహన్ సరైన వ్యక్తిగా ఆ వర్గాలు కూడా భావించా యనేది నిర్వివాదాంశం.

### కీలక ఎంపిక

2004లో సోనియా గాంధీ ప్రధాని పదవి చేపట్టక పోవడం మంచిదని నిర్ణయించుకున్నాక ఆ స్థాయిలో విశ్వసనీయత, విషయజ్ఞత వున్న నేతగా మన్మోహన్‌నే ఎంచుకోవడానికి కూడా స్పష్టంగా ఇవే కారణమైనాయి. ఆనాడు లోక్‌సభలో 59 మంది సభ్యులు గల వామపక్షాల మద్దతు లేకపోతే యుపిఎ 1 సర్కారు ఏర్పాటే సాధ్యం కాదు. అలాంటి సర్కారుకు సారథ్యం వహించడమంటే భిన్న కోణాలను సమన్వయం చేయవలసి వుండేది. యుపిఎ1 మొదటి దశలో 11 అంశాల కనీస కార్యక్రమం ప్రకటించడం అలా జరిగిందే. గ్రామీణ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, భూ సేకరణ చట్టం లాంటివి ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో రూపొందడానికి వామపక్షాల ఒత్తిడి కీలక పాత్ర వహించింది. వాటినే ఇప్పుడు ఆయన సానుకూల విజయాలుగా అభివర్ణించడం చూస్తున్నాం. అయితే చిల్లర వ్యాపారంలో విదేశీ కంపెనీలకు ద్వారాలు తెరవడం నుంచి అమెరికాతో పౌర అణు ఒప్పందంపై సంతకాలు చేయడం వంటివి వామపక్షాలు ఏ మాత్రం ఆమోదించలేదు. అలాగే తనను కోరితెచ్చుకున్న బలాఢ్య వర్గాల ప్రభావం బలమైంది గనక మన్మోహన్ సింగ్ వెనక్కు తగ్గలేదు. 2007 ఆగస్టు 7న టెలిగ్రాఫ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏది ఏమైనా అణు ఒప్పందం తప్పదని, వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకుంటే కానివ్వండని తీవ్ర వ్యాఖ్యానం చేశారు. దాదాపు ఆ వెనువెంటనే ప్రకాశ్ కరత్, ఎ.బి.బర్దన్‌ల ఉపసంహరణ ప్రకటన వెలువడింది. 1972లో ఆర్థిక సలహాదారుగా, అంతర్జాతీయ వేదికల్లో భారత ప్రతినిధిగా, ప్రపంచ బ్యాంకులో కీలక అధికారిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడుగా అనేక విధాల బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్‌కు దేశ విదేశీ పాలక వర్గాల ఆర్థిక నీతి బాగా తెలుసు. రాజకీయ విధానాల మూలాలు ఆర్థిక శాస్త్రంలో నిర్ణయమవుతాయనీ తెలుసు. సోవియట్ అనంతర ప్రపంచ పరిణామాలపై పాలక వర్గాల కోణం ఏమిటో ఆయనకు పూర్తి అవగాహన వుంది. రాజీవ్ గాంధీ దారుణ హత్య తర్వాత అనూహ్య పరిస్థితుల్లో పివి నరసింహారావు ప్రధాని అవడం, తనను ఆర్థిక మంత్రిగా ఎంపిక చేయడం వెనక వున్న బలీయమైన జాతీయ, అంతర్జాతీయ కార్పొరేట్ వర్గాల పట్టు కూడా ఆయనకు పూర్తిగా తెలుసు. ఆర్థికమంత్రిగా ఇన్ని తీవ్ర నిర్ణయాలు ఎలా తీసుకున్నారంటే ఎప్పుడూ జేబులో రాజీనామా లేఖ పెట్టుకుని తిరిగేవాడినని చెప్పగలిగారంటే అందుకు కారణం ఆ వర్గాలే.



### యుపిఎ 2 కష్టాలు

అణు ఒప్పందంపై తీవ్ర చర్చ తర్వాత టిడిపి తదితర పార్టీలను చీల్చి, ఎస్పిని తమ వైపు తిప్పుకుని యుపిఎ గట్టెక్కింది కానీ మన్మోహన్ వ్యక్తిగతంగానూ, యుపిఎ ప్రభుత్వంగానూ ఎదుర్కొన్న పరిస్థితులు పూర్తి మారిపోయాయి. పదవులు, ప్రయోజనాల బేరాలు తప్ప మరే విధాన సమస్యలు లేని ప్రాంతీయ మిత్రులను నిలబెట్టు కోవడానికి ఇష్టం లేని వారిని మంత్రులను చేయడంతోసహా ఆయన చాలా విన్యాసాలే చేయవలసి వచ్చింది. రకరకాల ఆరోపణలు, కుంభకోణాల కేసులతో పెనుగులాడవలసి వచ్చింది. ఆ క్రమంలోనే మిశ్రమ ప్రభుత్వంగనక రాజీ పడాల్సి వచ్చిందని యుపిఎ 2 కాలంలో ఆయన బాహాటంగా ఒప్పేసుకున్నారు. మీడియా ఛానళ్ల అధినేతలతో సమావేశమై యుపిఎ అంటేనే అవినీతి అన్నట్టు చిత్రించవద్దని అభ్యర్థించాల్సి వచ్చింది. ఇన్ని ఆరోపణల మధ్యనా ఎవరూ ఆయన నిజాయితీని శంకించడం గానీ, తనకు వ్యక్తిగత బాధ్యత ఆపాదించడం గానీ జరక్కపోవడం నిజంగా ఆశ్చర్యమే. అదే ఆయన వ్యక్తిత్వ ముద్ర. ఇప్పుడు అదానీ వ్యవహారం మోడీతో సహా రచ్చకెక్కిన తీరుకు ఇది పూర్తి భిన్నం. అక్కడ అన్నీ కొల్లగొట్టుకుపోయినా హుజూర్ దోచుకుపోయిన వారి వివరాలు మాత్రం చెప్పడం లేదు అని పార్లమెంటులో ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ ఒకసారి కవితతో గేలి చేశారు. నేను మీ కళ్లకు ఆనకపోవచ్చుగానీ కనీసం నా బలమైన ఆకాంక్షనైనా చూడండి అని మన్మోహన్ ఇక్బాల్ కవితతో బదులిచ్చారు! వారిద్దరి కవితా వాగ్వాదాలు రసవత్తరంగా వుండేవి. సాహిత్యంలోనూ ఆయన దిట్ట.

### బిజెపి గురివింద నీతులు

2014 ఎన్నికల తరుణంలో వెలువడిన మీడియా సలహాదారు సంజరు బారు పుస్తకంలో ప్రధానిగా మన్మోహన్ ఫైళ్లు సోనియా గాంధీకి పంపించిన తర్వాతే నిర్ణయాలు తీసుకునేవారని రాశారు. ఆ బాధ్యత ఎవరు నిర్వహించేవారో కూడా పేర్కొన్నారు. వెంటనే బిజెపి వారు రంగంలోకి దిగిపోయారు. ఇది మోడీ బృందం ప్రచారానికి అస్త్రంగా ఉపయోగపడేందుకు వేసిన అభాండమని నాటి ప్రధాని కార్యాలయం ఖండించింది. ఆ యా పార్టీలు తమ ప్రభుత్వాల విధానాలపై చర్చ చేయడం ప్రజాస్వామ్యబద్ధమే.

---

## మెప్మా ఆర్పిల సమస్యల పై మహా ధర్నా పిలుపుకు ముందస్తు అరెస్ట్




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ తండా టూ లో మెప్మా ఆర్పి దుండిగల్ మున్సిపల్ ఆర్పి ప్రెసిడెంట్.మెగావత్. శాంత సోమవారం. రాష్ట్ర అధ్యక్షులు రూప్ సింగ్ పిలుపు మేరకు మెప్మా అర్పిల సమస్యల పై గురించి మహాధర్నా ఇంద్ర పార్క్ వద్ద కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాకు వెళ్లకుండా.దుండిగల్ మున్సిపల్ ఆర్ పి ప్రెసిడెంట్ శాంతా ను ముందస్తు అరెస్టు చేశారు.దుండిగల్ పోలీసులు అనంతరం ఆమె మాట్లాడుతూ. ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదంటూ. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మెప్మా ఆర్పిల సమస్యలు పరిష్కరించాలీ కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలి వివో ఏలా మాదిరిగా మాకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి రాష్ట్రవ్యాప్తంగా ఒకే డ్రెస్ కోడ్ ఐడి కార్డు ఆరోగ్య భద్రత కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పథకాల పై సర్వేలు పెట్టిన మాకు వెట్టి చాకిరి పనులు తప్ప మా బాధ అర్థం చేసుకోరు. ఎలాంటి సర్వేలు ప్రభుత్వం పెట్టిన మేము డ్యూటీ చేస్తున్నాం కలిసి పనిచేస్తున్నాం ఏ ప్రభుత్వానికి మేము వ్యతిరేకించట్లేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెప్మా ఆర్పిల ను గుర్తించి డిమాండ్స్ నెరవేర్చాలంటూ తెలిపారు..జై ఆర్పిల ఐక్యత వర్ధిల్లాలి అంటూ శ్లోకం చేశారు..మెగావత్ శాంత...




---

## ప్రభుత్వ స్థలాలలో ఆక్రమణపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం..

### ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం కు కారకులైన వాళ్ల పై చర్యలు ఉండవా..?

### ప్రజావాణిలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు ఆకుల సతీష్..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి డి.పోచంపల్లి లో టిఆర్ఎస్ కార్యాలయంలో 20 గుంటల స్థలం ఆక్రమణ అక్రమ నిర్మాణం మరియు బాచుపల్లి విఎన్ఆర్ కాలేజ్ నందు 1.36 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు పై నోటీసులు 2015 ఇచ్చిన ఇప్పటివరకు స్వాధీనం చేసుకోకపోవడంపై ప్రజావాణిలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా.ఆకుల సతీష్ మాట్లాడుతూ..కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 120/6/2/%ూ% నందు జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఎకరం స్థలం 40 లక్షలకు గత ప్రభుత్వం కోట్ల రూపాయల విలువ కలిగిన భూమిని కారు చౌకగా 2019 మంజూరు చేయడం జరిగింది ఎస్ ఓ1సీ/751/2018 %ం దీ%/1062/2019-ఎమ్మార్వో.వీరికి కేటాయించిన స్థలం కన్నా దాదాపు 20 గుంటల స్థలం అదనంగా ఆక్రమించుకొని జిల్లా పార్టీ కార్యాలయం నిర్మించుకోవడమే కాకుండా ఇటీవలి కాలంలో ఇనాగరేషన్ కూడా చేయడం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వ భూమిని అప్పనంగా తక్కువ ధర కొట్టేయడమే కాకుండా పక్కనే గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం కు కారకులైన ఎమ్మెల్యే వివేకానంద ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు పై చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వో కి 7-12-2024 ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పై అడిషనల్ కలెక్టర్ దృష్టికి ఆధారాలతో సహా అధికారులపై ప్రభుత్వ భూమి ఆక్రమణ పై ఫిర్యాదు చేయడం జరిగింది.బాచుపల్లి మండలం సర్వేనెంబర్ 137, 138, 139 నందు విఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ మరియు స్కూల్ కి 38.11 ఎకరాలు మాత్రమే ఉండాలి కానీ పక్కనే గల సర్వేనెంబర్186 నందు ప్రభుత్వ భూమి 1.36 ఎకరాలు ఆక్రమించుకున్నట్లు తక్షణమే ప్రభుత్వానికి స్వాధీనం చేయమని 2015లోని రెవెన్యూ అధికారుల నోటీసు ఇచ్చిన ఇప్పటివరకు స్వాధీనం చేసుకోకపోవడం మరియు స్కూలు కాలేజీ నందు యు ఎల్ సి భూమి కూడా కలదని, ప్రభుత్వ భూమి నందు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, తక్షణమే పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని విఎన్ఆర్ విద్యాసంస్థలపై కేసు నమోదు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు ,ఈశ్వర్ రెడ్డి ,కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..





www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



## లబుషేన్, స్టీవ్ స్మిత్ అసాధారణ బ్యాటింగ్

### ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్

**అక్షిత ప్రతినిధి :**

మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ అసాధారణ బ్యాటింగ్‌తోనే మెల్‌బోర్న్ టెస్ట్‌లో టీమిండియాను ఓడించామని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా సోమవారం ముగిసిన నాలుగో టెస్ట్‌లో ఆసీస్ 184 పరుగుల భారీ తేడాతో టీమిండియాను ఓడించింది. 340 పరుగుల భారీ లక్ష్యచేధనకు బరిలోకి దిగిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 155 పరుగులకు కుప్పకూలింది. యశస్వి జైస్వాల్(208 బంతుల్లో 8 ఫోర్లతో 84) ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ప్యాట్ కమిన్స్(3/28), స్కాట్ బోలాండ్(3/39) మూడేసి వికెట్లు తీయగా.. నాథన్ లయన్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్, ట్రావిస్ హెడ్ తలో వికెట్ తీసారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో బ్యాట్‌తో పాటు బంతితో సత్తా చాటిన ప్యాట్ కమిన్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా కమిన్స్ మాట్లాడుతూ.. ఈ విజయం మరిచిపోలేనిదన్నాడు. 'ఇదో అద్భుతమైన టెస్ట్ మ్యాచ్. నేను ఆడిన టెస్ట్‌ల్లోనే ఇది అత్యుత్తమమైనది . ఐదు రోజుల పాటు జరిగిన ఈ మ్యాచ్‌కు భారీ ఎత్తున ప్రేక్షకులు హాజరవ్వడం గొప్ప విషయం. అభిమానులు భారీ సంఖ్యలో హాజరైన మ్యాచ్‌లో భాగమవ్వడం సంతోషంగా ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో మార్నస్ లబుషేన్ మమ్మల్ని గట్టెక్కించాడు. అతనికి నేను సహకరించినందుకు సంతోషంగా ఉంది. స్టీవ్ స్మిత్ అద్భుతంగా ఆడాడు. టాస్ గెలిచి తొలి రోజే 400 పరుగులు చేయడం అంత సులువైన పనికాదు. భారత్‌కు విజయవకాశాలు లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే డిక్లేర్ చేయలేదు. భారీ లక్ష్య చేధన ఉంచాలనుకున్నాం. వాళ్ల బ్యాటర్ల చుట్టూ హెల్మెట్లతో మోహరించాం. లోయరార్డర్ బ్యాటింగ్‌పై మేం చాలా వర్క్ చేశాం. స్లో ఓవర్ రేట్‌కు గురయ్యే అవకాశాలు ఉండటంతోనే ట్రావిస్ హెడ్‌తో బౌలింగ్ చేయించాను. ట్రావిస్ హెడ్ మాకు మంచి బ్రేక్ త్రూ అందించాడు. స్మిత్ ఈ వికెట్‌పై ఎలా ఆడాలో ఆడి చూపించాడు. అతను అద్భుతమైన క్యాచ్‌లు కూడా అందుకున్నాడు. సిడ్నీ టెస్ట్‌కు ముందు ఈ విజయం ఎంతో సంతోషాన్నిచ్చింది.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.

# భారత జట్టుకు మరో ఘోర పరాజయం

**మెల్‌బోర్న్ టెస్టులో పోరాడలేక ఓడిన భారత్**

**రెండో ఇన్నింగ్ లో 155 పరుగులకే ఆలౌట్**

**184 పరుగుల భారీ తేడాతో ఆసిస్ విజయం**

**దారుణంగా విఫలమైన టీమిండియా బ్యాటర్లు**

**డబ్ల్యూటీసీ ఫైనల్ నుంచి దాదాపుగా ఔట్!?**

**సిడ్నీ టెస్ట్‌లో విజయంపైనే టీమిండియా ఆశలు**

**అక్షిత ప్రతినిధి :**



ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టుకు మరో ఘోర పరాజయం ఎదురైంది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా సోమవారం ముగిసిన నాలుగో టెస్ట్‌లో 184 పరుగుల భారీ తేడాతో టీమిండియాను ఓడించింది. 340 పరుగుల భారీ లక్ష్యచేధనకు బరిలోకి దిగిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 155 పరుగులకు కుప్పకూలింది. యశస్వి జైస్వాల్(208 బంతుల్లో 8 ఫోర్లతో 84) ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ప్యాట్ కమిన్స్(3/28), స్కాట్ బోలాండ్(3/39) మూడేసి వికెట్లు తీయగా.. నాథన్ లయన్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్, ట్రావిస్ హెడ్ తలో వికెట్ తీసారు. మరో 12 ఓవర్ల పాటు భారత్ క్రీజులో కొనసాగి ఉండి ఉంటే ఈ మ్యాచ్‌లో ఓటమి నుంచి గట్టెక్కేది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్.. తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగుల భారీ స్కోర్ చేయగా.. భారత్ 369 పరుగులకు ఆలౌటైంది. ఈ ఓటమితో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 2-1తో ఆసీస్ ఆధిక్యంలో నిలిచింది. బ్యాటింగ్ వైఫల్యం టీమిండియా కొంపముంచింది. ఈ ఓటమితో టీమిండియా డబ్ల్యూటీసీ 2023-25 ఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ప్రస్తుతం భారత్ మూడో స్థానంలో కొనసాగుతోంది. తాజా పరాజయంతో భారత్ విన్నింగ్ పర్సంటేజ్ 55.89 నుంచి 52.77కి పడిపోయింది. మరోవైపు ఆసీస్ తాజా విజయంతో విన్నింగ్ పర్సంటేజ్ 61.46 శాతానికి పెంచుకొని ఫైనల్ బెర్త్ అవకాశాలను మెరుగుపరుచుకుంది.

మరోవైపు 66.67 విజయాల శాతంతో సౌతాఫ్రికా ఇప్పటికే ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోగా.. రెండో స్థానం కోసం భారత్, ఆస్ట్రేలియా మధ్య పోటీ నెలకొంది. డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో భారత్‌కు ఒక్క మ్యాచ్ మాత్రమే మిగిలి ఉంది. కానీ ఆసీస్ మాత్రం మరో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. భారత్‌తో ఓ మ్యాచ్ శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌కు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కాలంటే జనవరి 3 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే సిడ్నీ టెస్ట్‌లో విజయం సాధించాలి. అంతేకాకుండా శ్రీలంకతో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఆసీస్ కనీసం ఒక్క మ్యాచ్‌లోనైనా ఓడాలి. అప్పుడే భారత్‌కు ఫైనల్‌కు చేరే అవకాశం ఉంది. అలా కాకుండా శ్రీలంక-ఆస్ట్రేలియా రెండు టెస్ట్‌ల సిరీస్ డ్రా ముగిసినా.. భారత్‌కు ఫైనల్ చేరే ఛాన్స్ ఉంటుంది. సిడ్నీ టెస్ట్‌లో ఓడితే మాత్రం డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి భారత్ తప్పుకుంటుంది. కాగా టీమిండియా పేలవ బ్యాటింగ్‌తో పాటు చెత్త కెప్టెన్సీ, రిషభ్ పంత్ నిర్లక్ష్యపు షాట్ టీమిండియా ఓటమిని శాసించింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు కేఎల్ రాహుల్ వైఫల్యం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఆసీస్ 474 పరుగుల భారీ స్కోర్ చేసిన ఈ పిచ్‌పై భారత బ్యాటర్లు తీవ్రంగా తడబడ్డారు. ఆసీస్ టాప్-4 బ్యాటర్లు 50 ప్లస్ రన్స్ చేస్తే.. భారత టాప్-4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ మినహా ఎవరూ రాణించలేదు. జైస్వాల్, కోహ్లీ ఆచితూచి ఆడి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ అనసవరం పరుగు కోసం ప్రయత్నించి జైస్వాల్ రనౌటవ్వడం టీమిండియా కొంపముంచింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. లోయరార్డర్‌లో నితీష్ కుమార్ రెడ్డి అద్భుత శతకంతో పాటు వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీతో టీమిండియా ఫాలో ఆన్ గండం గట్టెక్కి మ్యాచ్ రేసులోకి వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ యశస్వి జైస్వాల్ మినహా మరే బ్యాటర్ రాణించలేదు. టాప్-4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్‌కు అండగా మరో బ్యాటర్ రాణించినా ఫలితం మరోలా ఉండేది.తొలి ఇన్నింగ్స్‌లో నిర్లక్ష్యపు షాట్ ఆడిన రిషభ్ పంత్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే తప్పిదం చేశాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి ఓపికగా బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్ మ్యాచ్‌ను డ్రా దిశగా నడిపించాడు. ఈ ఇద్దరి బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్ భారత్ గట్టెక్కినట్లేనని అంతా అనుకున్నారు. 104 బంతులు ఆడిన రిషభ్ పంత్103 బంతులు చాలా ఓపికగా బ్యాటింగ్ చేశాడు. ఊరించేలా బంతులేసి సహనం కోల్పోలేదు. కానీ పార్ట్ టైమర్ ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో అనవసరపు షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. ఈ తప్పిదం టీమిండియా ఓటమిని శాసించింది. మరో 15-20 ఓవర్ల వరకు రిషభ్ పంత్ ఓపికగా బ్యాటింగ్ చేసుంటే.. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకునేది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో భారత పేసర్ల అద్భుత ప్రదర్శనతో ఆ జట్టు 91 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి 150 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. ఈ పరిస్థితుల్లో యశస్వి జైస్వాల్ చేతుల్లోకి వచ్చిన మూడు క్యాచ్‌లను నేలపాలు చేశాడు. ఈ అవకాశాలతో చెలరేగిన మార్నస్ లబుషేన్, ప్యాట్ కమిన్స్ భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఆసీస్ తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది. అప్పుడు భారత్ ముందు తక్కువ లక్ష్యం ఉండి గెలవడానికి ఆస్కారం ఉండేది. ఈ మ్యాచ్‌లో రోహిత్ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా విఫలమయ్యాడు. ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పుల్లో తడబడ్డాడు. ముఖ్యంగా ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌ను సాధించలేకపోయాడు.




దాంతో నాథన్ లయన్- బోలాండ్ ఆఖరి వికెట్‌కు 61 పరుగులు జోడించారు.

# ఒకవైపు టారిఫ్ పెంపు..

## మరోవైపు శాటిలైట్ బ్రాడ్ బాండ్..

## టెలికం కంపెనీలకు జంట సవాళ్లు..!

**అక్షిత ప్రతినిధి :**

ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్.. ఫోన్ వాడాలన్నా.. అందులో యూ-ట్యూబ్‌లు వీక్షించాలన్నా.. వాట్సాప్ చాటింగ్ చేయాలన్నా.. వార్తలు చూడాలన్నా డేటా కావాలి.. డేటా కోసం రీచార్జీ చేసుకోవాలి. దేశంలో ప్రస్తుతం 5జీ సేవలు విస్తరిస్తున్న వేళ.. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు ఆయా సేవల కోసం మౌలిక వసతులు, రేడియో వేవ్ స్పెక్ట్రం కోసం భారీగానే పెట్టుబడులు పెట్టాయి. అలా పెట్టిన పెట్టుబడులను రికవరీ చేయాలంటే ఆయా డేటా ప్లాన్లకు అనుగుణంగా చార్జీలు విధిస్తాయి. అయితే కొత్త వసంతం 2025లో దేశీయ టెలికం సంస్థలకు జంట సవాళ్లు ఎదురు కానున్నాయి. పెట్టుబడుల రికవరీకి టారిఫ్ పెంపు, ఎలన్ మస్క్ వంటి బిలియనీర్ల స్టార్ లింక్ వంటి శాటిలైట్ ప్లేయర్ల నుంచి వస్తున్న పోటీని దీటుగా ఎదుర్కొనే సత్తా కలిగి ఉండాలి.

### రెండు కోట్ల యూజర్ల నెట్ వర్క్ షిఫ్ట్

2024 పొడవునా దేశవ్యాప్తంగా 5జీ సేవల విస్తరణకు ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. ఆ పెట్టుబడులతోపాటు తమ లాభాలను యధాతథంగా కాపాడుకునేందుకు జూన్ నెలలో పెంచిన రీచార్జీ ప్లాన్ల ధరలు ఎదురు తిరగడం టెలికం ఆపరేటర్లకు కొత్త సంవత్సరంలో సవాల్‌గా పరిణమించింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు 10-26 శాతం మధ్య డేటా ప్లాన్ల చార్జీలు పెంచేశాయి. ఫలితంగా ఈ మూడు సంస్థలకు చెందిన రెండు కోట్ల మంది సబ్ స్క్రైబర్లు తమ నెట్ వర్క్‌ను మార్చేసుకున్నారు. ఫలితంగా జియో, ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా సంయుక్తంగా 2.6 కోట్ల మంది సబ్ స్క్రైబర్లను కోల్పోయాయి.

### టెలికం కంపెనీల చార్జీల పెంపు సబబేనన్న సింధియా

అంతే కాదు ఇప్పటికీ 3జీ సర్వీసులు అందిస్తూ.. ప్రస్తుతం 4జీ సేవలు దేశవ్యాప్తంగా విస్తరించడానికి సాగుతున్న బీఎస్ఎన్ఎల్ వైపు 68 శాతం కస్టమర్లు షిఫ్ట్ అయిపోయారు. సబ్‌స్క్రైబర్లను కోల్పోయినా ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు తమ పెట్టుబడులను రికవరీ చేసుకోవాల్సిన అవసరం ఉంది. దాంతోపాటు భవిష్యత్ వృద్ధి కోసం 5జీ సేవల కోసం మరికొంత పెట్టుబడులు పెట్టాల్సి ఉంది. కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సైతం ప్రైవేట్ టెలికం ఆపరేటర్ల చార్జీల పెంపును సమర్థించారు. పెట్టుబడులు రికవరీ చేసుకోవడం తప్పేమీ లేదన్నారు.

### శాటిలైట్ బ్రాడ్ బాండ్ ప్రొవైడర్ల నుంచి పోటీ ఇలా

ఇదిలా ఉంటే, శాటిలైట్ బ్రాడ్ బాండ్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి దేశీయ ప్రైవేట్ టెలికం ఆపరేటర్లకు కొత్త ముప్పు ఎదురు కానున్నది. సబ్ స్క్రైబర్లను కోల్పోవడం 5జీ విస్తరణకు భారీ పెట్టుబడులు పెట్టడంతోపాటు ఆరోగ్య కరమైన లాభాల సాధన ఒక్కటే సమస్య కాదు.. ఎలన్ మస్క్ సారధ్యంలోని స్టార్ లింక్ వంటి శాటిలైట్ బ్రాడ్ బాండ్ సర్వీస్ ప్రొవైడర్లకు వేలం లేకుండా అడ్మినిస్ట్రేటివ్ స్పెక్ట్రం కేటాయింపును ముకేశ్ అంబానీ రిలయన్స్ జియో సారధ్యంలో ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. వేలం లేకుండా స్పెక్ట్రం కేటాయించడం వల్ల 2జీ గేట్ లో రూ.1.76 లక్షల కోట్ల నిధులు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిన సంగతి జ్యోతిరాదిత్య సింధియా గుర్తు చేశారు. అయితే స్టార్ లింక్ వంటి సంస్థలు తమకు స్పెక్ట్రం కేటాయింపు కోసం కేంద్రం వద్ద గట్టిగానే లాబీయింగ్ చేస్తున్నాయి.

### రుణ భారంలో వొడాఫోన్ ఐడియా

మరోవైపు, వొడాఫోన్ ఐడియా వంటి సంస్థలు భారీ రుణ భారంలో చిక్కుకున్నాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు మూడేండ్ల పాటు 4జీ, 5జీ నెట్ వర్క్ పరికరాలు సరఫరా చేసేందుకు నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ సంస్థలకు రూ.30 వేల కోట్ల కాంట్రాక్ట్ అప్పగించడం గమనార్హం. ఇక టెలికం కంపెనీలకు పరికరాల చోరీ కూడా ఒక దెబ్బగానే ఉంది. యూజర్లకు నాణ్యమైన మొబైల్ సర్వీసులు అందించడానికి టెలికం సంస్థలు ఇప్పటికే 800 కోట్ల మేరకు నష్టపోయాయని అంచనా. 5జీ సేవలను వినియోగించుకుని సైబర్ మోసగాళ్లు చేసే మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు 2024లో చేసిన ప్రయత్నాలేమీ ఫలించలేదు. ఏఐ సేవలతో మనీ దోపిడీ, సైబర్ మోసాలను అరికట్టేందుకు డిజిటల్ అరెస్ట్ వంటి వ్యూహాలు అమలు చేయాలని నిపుణులు చెబుతున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## బీమా సేవలు బాగోలేవా..

### అయితే పోర్టబిలిటీతో మరో పాలసీ తీసుకోండిలా..

బీమాతో వచ్చే భరోసానే వేరు. ప్రధానంగా ఓ మంచి ఆరోగ్య బీమా పాలసీ.. అత్యవసర సమయాల్లో కొండంత అండగా నిలుస్తుంది. అయితే అదే పాలసీ.. సరైన కవరేజీ ఇవ్వకున్నా, సదరు బీమా సంస్థ సేవలు అసంతృప్తికరంగా ఉన్నా అనవసరపు భారమే అవుతుంది. అందుకే మన అంచనాలకు తగువిధంగా లేని ఆరోగ్య బీమా పాలసీలను పోర్టబిలిటీ ద్వారా మార్చుకునే సౌలభ్యం ఇప్పుడున్నది. అది ఎలాగో మీకు తెలుసా?

### ఆరోగ్య బీమా పోర్టబిలిటీ అంటే?

ఆరోగ్య బీమా పోర్టబిలిటీ.. పాలసీదారులకు తమ ప్రస్తుత హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని బీమా ప్రయోజనాలు ఏ రకంగా దెబ్బతినకుండా మరో కొత్త ఇన్సూరర్‌కు మార్చుకునేలా సహాయపడుతుంది. నో-క్లెయిం బోనస్, వెయిటింగ్ పీరియడ్ క్రెడిట్, ఇతర లాభాలను యథతథంగా ఉండేలా చేస్తుంది. ఉదాహరణకు మీకు ఓ రూ.10 లక్షల ఆరోగ్య బీమా ఉన్నది. ఎన్నో ఏండ్లుగా దీనికి ప్రీమియంలు చెల్లిస్తూనే ఉన్నారు. క్రమేణా ఆ ప్రీమియంలు పెరుగుతున్నా.. మీకు మీ బీమా సంస్థ క్లెయింలను సెటిల్మెంట్ చేస్తున్న తీరు మాత్రం నచ్చడం లేదు. ఈ సమయంలోనే రూ.15 లక్షల కవరేజీతో మరో బీమా సంస్థలో ఓ పాలసీ మీ దృష్టికొచ్చింది. పైగా దీనికి ఇప్పుడున్న ప్రీమియంల కంటే తక్కువే. దాంతో కొత్త పాలసీకి మారాలనుకున్నారు. అప్పుడు పోర్టబిలిటీ సదుపాయాన్ని ఎంచుకోవచ్చు. దీనివల్ల మీ బీమా కవరేజీ రూ.10 లక్షల నుంచి 15 లక్షలకు పెరుగుతుంది. పాత పాలసీలో ఏవైనా నో-క్లెయిం బోనస్‌లున్నా అవీ వర్తిస్తాయి. అలాగే ప్రీమియంలూ తగ్గుతాయి. నెట్‌వర్క్ హాస్పిటల్స్, మెటర్నిటీ లేదా తీవ్ర అనారోగ్య సమస్యల కవరేజీ కూడా బాగుంటుంది.

# అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

### సీఎం యోగి ఆదిత్యనాథ్ నివాసం కింద శివలింగం : అఖిలేష్ యాదవ్



**లక్నో, అక్షిత ప్రతినిధి :**

ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికార నివాసం కింద శివలింగం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు జరిగాయి. ఈ ఘర్షణలో పలువురు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సంఘటన తర్వాత సంభాల్‌లో పలు చోట్ల తవ్వకాలతోపాటు ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, అఖిలేష్ యాదవ్ సోమవారం దీని గురించి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పిపుచ్చడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి పలు ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతోందని ఆయన విమర్శించారు. అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. 'సీఎం అధికార నివాసం కింద కూడా శివుడి రూపాన్ని సూచించే స్థూపాకార శివలింగం ఉందని మేం భావిస్తున్నాం. అక్కడ కూడా తవ్వకాలు జరుపాలి' అని అన్నారు. మరోవైపు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శివలింగం గురించి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు.

# ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్ విశ్వ ప్రయత్నాలు

### అర్చకులకు రూ. 18 వేల వేతనం ఇస్తామని ప్రకటన



**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలను ఆకట్టుకునేందుకు కీలక హామీలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీలకు కేజ్రీ వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే.. వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించారు. సోమవారం కేజ్రీవాల్ విలేకరులతో మాట్లాడుతూ.. 'పురోహితులు, గ్రంథీలు మన ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి వారు నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు. మేం అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి నుంచే ప్రారంభం అవుతుందని కేజ్రీ వెల్లడించారు. హనుమాన్ ఆలయంలో తానే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభిస్తానని తెలిపారు. ఈ ప్రక్రియకు అడ్డుపడొద్దని ఈ సందర్భంగా బీజేపీని కేజ్రీ అభ్యర్థించారు. 'రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అడ్డంకులు సృష్టించవద్దని నేను బీజేపీని అభ్యర్థిస్తున్నాను. దీన్ని అడ్డుకోవడం పాపం చేసినట్లే అవుతుంది' అని వ్యాఖ్యానించారు.

# మన్మోహన్ విజినరీ లీడర్: వివేక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మన్మోహన్ సింగ్ ఒక విజనరీ లీడర్ అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన వివేక్.. దేశం రూపురేఖలు మార్చడంలో మన్మోహన్ కీ రోల్ పోషించారని చెప్పారు. మన్మోహన్ కు కాకా వెంకటస్వామికి మంచి అనుభందం ఉందన్నారు. రామగుండం ఫ్యాక్టరీ రీ ఓపెన్ కావడంలో మన్మోహన్ పాత్ర ఉందన్నారు. మన్మోహన్ హయాంలో దేశ జీడీపీ గ్రోత్ 8 ఉందన్నారు ఎమ్మెల్యే వివేక్. 2008లో ప్రపంచంలోని ఆర్థిక మాంధ్యం ఎఫెక్ట్ భారత్ పై పడలేదన్నారు. మన్మోహన్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అని ఓబామా అన్నారని చెప్పారు. మన్మోహన్ హయాంలోనే యూఎస్ ట్రేడ్ పెరిగిందన్నారు వివేక్. మన్మోహన్ వల్లే ఐదు ట్రిలియన్ ఎకానమీ వైపు భారత్ పయనిస్తుందన్నారు. మన్మోహన్ సింగ్ వల్లే దేశంలో 2011 వరల్డ్ కప్ నిర్వహించారని.. క్రికెట్ మ్యాచ్ లకు రాయితీలు ఇచ్చారని వివేక్ చెప్పారు.

# లైంగిక దాడి ఘటన నేపథ్యంలో గవర్నర్‌ను కలిసిన నటుడు విజయ్

**చెన్నై, అక్షిత ప్రతినిధి :**

అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన తమిళనాడులో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. వివిధ పార్టీలు, సంఘాలు అన్నా యూనివర్సిటీ ముందు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఘటనకు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ తమిళగ వెట్రి కజగమ్ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని కలిశారు. రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో లైంగిక దాడి ఘటనపై మాట్లాడేందుకే విజయ్ గవర్నర్‌ను కలిసినట్లు తెలుస్తోంది. అయితే నటుడు విజయ్ ఈ లైంగిక దాడి ఘటనపై ఇప్పటికే స్పందించారు. అన్నా యూనివర్సిటీ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, చాలా బాధించిందని నటుడు విజయ్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారని,

# మతోన్మాదానికి మందు కమ్యూనిజమే

### -కమ్యూనిస్టు పార్టీది త్యాగాల చరిత్ర

### -కమ్యూనిస్టు అమరవీరుల నూతన స్థూపం ఆవిర్భావం

**అక్షిత న్యూస్ అనంతగిరి**







మతాన్మాదానికి మందు కమ్యూనిజమే, భారత కమ్యూనిస్టు పార్టీది త్యాగాల చరిత్రని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గన్న చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిస్టు అమరవీరుల స్మారక స్థూపాన్ని సోమవారం వారు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిర్భవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశపు నడిబొడ్డున మరో కశ్మీర్ నిజాం రాజ్యం మిగిలేదనికానీ కమ్యూనిస్టుల వీరోచితపోరాటం, అనన్య త్యాగాలు నైజాంను గద్దె దింపితెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేశారని ఆయన తెలిపారు. నాలుగున్నర వేల మంది అమరుల బలిదానం తర్వాత తెలంగాణ భారతదేశంలో విలీనమైందని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణక్షరలిఖితమన్నారు. భారతదేశంలో కార్మికులు, కర్షకులు, పేద, మధ్యతరగతిప్రజల పక్షాన నికరంగా పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని అనేకహక్కులు సాధించిందని కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే భూసంస్కరణ చట్టాల చట్టం, బ్యాంకుల జాతీయకరణ, సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధిపథకం సహా పలు చట్టాలు, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సాంబశివరావు తెలిపారు. నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న కమ్యూనిస్టు పార్టీపురోగమనం తప్పదని శత వసంత వేళ పార్టీ వ్యక్తులు, శక్తులలో నూతనోత్తేజంనింపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతామని ఆయన స్పష్టం చేశారు. బిజెపి అభివృద్ధిని మరిచి మతం మత్తులో దేశ ప్రజలను ముంచి మోసం చేస్తుందని బిజెపిపాలనలో లౌకిక వాదం భారత రాజ్యాంగం కూడా ప్రమాదంలో పడ్డాయనికూనంనేని ఆరోపించారు. ఎర్ర జెండాల ఐక్యతే జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రత్యామ్నాయ శక్తిగా కమ్యూనిస్టులు ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. ఏలక్ష్యం కోసం ఎర్ర జెండా పుట్టిందో ఆ లక్ష్య సాధనకు ఐక్యత దోహద పడుతుందని ఐక్యతకు ముందుకు రావాలని కమ్యూనిస్టు పురోగామి శక్తులకు ఆయనపిలుపునిచ్చారు. భూమి కోసం భుక్తి కోసం కష్ట జీవుల సంక్షేమం కోసం వందేళ్లక్రితం ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన పోరాటాలకు పునరంకితమవుతుందన్నారు. దున్నే వాడికి భూమి అనే నినాదంతో 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన సీపీఐ అనేక యోధుల త్యాగాలతో అంచెలంచెలుగా ఎదిగిందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి,ఆదరణ పొందుతుందన్నారు.తెలంగాణలో 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర పార్టీదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి,అనంతగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ -బిజెపి రాజ్ నుంచి దేశాన్ని విముక్తి చేయాలి

### ప్రతి పల్లె, పట్టణాల్లో ఎర్ర జెండా ఎగరాలె

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా పిలుపు

**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**



భారతదేశం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు మతతత్వ ఫాసిస్టు ఆర్ -బిజెపి రాజ్ నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలని ప్రజలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా పిలుపునిచ్చారు. ఇందుకు దేశంలోని అన్ని ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తులన్నీ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాటు కమ్యూనిస్టు పార్టీ కూడా పోరాటం చేసిందని, అదే స్ఫూర్తితో మరోసారి బిజెపి, ఆర్ శక్తులకు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని రాజా ఉద్ఘాటించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పోరాటల ఖిల్లా నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగసభను నిర్వహించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హాజరయ్యారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు, కె.శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు, కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్, ఎం.బాలనరసింహా, ఇ.టి.నరసింహా, వి.ఎస్.బోస్ వేదికపై ఆసీనులయ్యారు.

సభలో డి.రాజా ప్రసంగిస్తూ వందేళ్ళ కింద స్థాపించబడిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన మొట్టమొదటి పార్టీ అని, వలసవాదులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిందని తెలిపారు. అదే వందేళ్ళ క్రితం ఏర్పాటైన ఆర్ భారత స్వాతంత్రోద్యమంలో, బ్రిటీష్, ఫ్రెంచ్, పోర్చుగీస్ వలసవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో పాల్గొనలేదని విమర్శించారు. బిజెపి గురువు ఆర్ అని, దాని రాజకీయ విభాగమే బిజెపి అని అన్నారు. కమ్యూనిస్టు నాయకులు స్వాతంత్ర్య పూర్వమే భారతదేశ భవిష్యత్తు కోసం దేశాన్ని ముందుకు నడిపించే ఆలోచనతో రాజ్యాంగ సభ కావాలని కోరారని తెలిపారు. భారతదేశం మతపరమైన దేశం కావొద్దని, భారతదేశం లౌకిక గణ తంత్ర, ప్రజాతంత్ర దేశంగా ఫరిగడవిల్లాలని కమ్యూనిస్టులు నాడు కోరుకున్నారని, మతతత్వవాదులను, మతతత్వ సంస్థలకు చెందిన సభ్యులను సిపిఐ సభ్యునిగా చేర్చుకోవద్దని నిర్ణయించిన మొట్ట మొదటి పార్టీ సిపిఐ అని రాజా చెప్పారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సైతం భారతదేశాన్ని మతతత్వ దేశంగా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని, హిందూ దేశంగా మారితే భారతదేశానికి పెను విపత్తుగా పరిణమిస్తుందని హెచ్చరించారని రాజా గుర్తు చేశారు. ప్రస్తుతం రాజ్యాంగానికి, దేశానికి , ప్రజాస్వామ్యానికి బిజెపి, ఆర్ నుంచి పెనుప్రమాదం ఏర్పడిందన్నారు. వారి నుంచి దేశాన్ని పరిరక్షించడం, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా కాపాడుకోవడం పెద్ద సవాల్ మారిందన్నారు. అప్పుడు బ్రిటిష్ పోర్చుగీస్ నుంచి భారతదేశాన్ని విముక్తి చేసినట్టే, నేడు మతతత్వ, ఫాసిస్టులు, విభజన శక్తులైన బిజెపి, ఆర్ పారదోలే లక్షంగా చేసుకుని పనిచేయాల్సిన చారిత్రక కర్తవ్యం కమ్యూనిస్టులపై ఉందన్నారు.

### అంబేద్కర్ తిడితే అమిత్ దేశంలో తిరగలేడు

కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇలాగే తిడితే భారతదేశంలో తిరిగే పరిస్థితి ఉండబోదని, ప్రజలు తిరగబడుతారని , పోరాటం చేస్తారని రాజా హెచ్చరించారు. అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పి, తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని , ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయకపోతే ప్రధాని మోదీ హోంశాఖ మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని రాజా డిమాండ్ చేశారు. అమిత్ హోం మంత్రిగా ఉండేందుకు ఏ మాత్రం హక్కు లేదని స్పష్టం చేశారు. విద్య, ఉపాధి కల్పన, గృహవసతి, విద్యాహక్కు, ప్రాథమిక హక్కులు ఉండాలని రాజ్యాంగం చెబుతుందని, పౌరులు గౌరవంగా ఉండాలని, రోడ్లపైన ఎవ్వరూ అడుక్కోవద్దని, తిండిలేకుండా ఉండకూడదని రాజ్యాంగంలో పొందపర్చిన విషయాన్ని రాజా వివరించారు. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం ఉండాలని రాజ్యాంగం చెబుతుందని, కానీ 75 సంవత్సరాల రాజ్యాంగ వార్షికోత్సవాలు జరుపుకుంటున్నప్పటికీ పేదలకు, సామాన్యులకు సమానత్వం, సౌభ్రాతృత్వం ఎక్కడ ఉన్నదని, ఎక్కడ న్యాయం అందుతుందని రాజా ప్రశ్నించారు. ఇప్పటికీ క్రిస్టియన్లు, ముస్లింపై దాడులు జరుగుతున్నాయని, దళితులు, ఆదివాసీలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. భారతదేశంలో ప్రస్తుతం దళితు, గిరిజనులు, మహిళలు, పిల్లలకు భద్రత లేదని రాజా ఆందోళన వ్యక్తం చేశారు.

### అదాని, అంబానిలను రక్షిస్తున్న మోదీ, బిజెపి


అదాని,అంబానిలను ప్రధాని మోదీ, బిజెపి రక్షిస్తోందని రాజా విమర్శించారు. అదాని ప్రపంచ వ్యాపార వేత్తల్లోనే బిలినియర్ మారారని, ఆయనపై అమెరికా దేశంలో చార్జ్‌షీట్ దాఖలు చేసినా, ఆయనపై చర్చకు, చర్యకు మోదీ అంగీకరించడంలేదని, ఆయనను కాపాడేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. పేదలు, కార్మిక, రైతులకు మోదీ, బిజెపి ప్రభుత్వం వ్యతిరేకమని, అదాని, అంబాని లాంటి ఆశ్రిత పెట్టుబడిదారులకు వారు అనుకూలమని, అందుకే దేశంలో ఆర్థిక అసమానతలు నెలకొన్నాయని అన్నారు. దేశంలో పిల్లలు, మహిళలు రక్తహీనతతో బాదపడుతున్నట్టు సాక్షాత్తు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని రాజా అన్నారు. ప్రధాని మోదీ ఒక వైపు వికసిత్ భారత్ అని చెబుతున్నారని, మరోవైపు పెరిగిన ధరలతో ప్రజలు బాధపడుతున్నారని, వికసిత్ భారత్ ఎక్కడ ఉన్నదని రాజా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

### ప్రతి పల్లె, పట్టణాల్లో ఎర్ర జెండా ఎగరాలె: రాజా

భారతదేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా కుల, మత రహిత నూతన సమాజం కోసం, సోషలిస్టు భారతదేశం కోసం పోరాటం చేయాలని, అదే మన ముందు ఉన్న లక్ష్యం అని రాజా సూచించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎర్రజెండా లేని పల్లెలు, పట్టణాలు ఉండరాదని, ప్రతి గ్రామ, మున్సిపాలిటీల్లో కమ్యూనిస్టు పార్టీ బలంగా ఎదగాలని, ఆ దిశగా కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగాలని రాజా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారతదేశాన్ని బిజెపి, ఆర్ ప్రజా వ్యతిరేక విధానాల నుంచి విముక్తి కలిగించేందుకు ఎర్ర జెండా ముందుండి పోరాడాలని, సిపిఐని మరింత బలోపేతం చేయాల్సిన సమయం ఆసన్న మైందని రాజా అన్నారు. ఎర్ర జెండా మరింత ఉన్నతంగా ఎదగాలని, పట్టణాలు, గ్రామాలకు చేరాలన్నారు. నాటి బ్రిటీష్ పాలకులు భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించకుండా మొగ్గలోనే తుంచి వేసేందుకు మీరట్, లాహోర్, కాన్పూర్ తదితర కుట్ర కేసులను మోపారని, వాటిని ఎదుర్కొని కమ్యూనిస్టు విప్లవకారులు భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారని రాజా గుర్తు చేశారు. నాటి విప్లవకారుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం మనకు గర్వకారణమన్నారు. వందేళ్ల కింద ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ నాడు భారత దేశ స్వాతంత్ర్యం, బ్రిటీష్, పోర్చుగీస్, ఫ్రెంచ్ వలసపాలకుల నుంచి ప్రజలకు విముక్తి కోసం పోరాటం చేసిందన్నారు. అలాగే తెలంగాణలో నిజాం రాచరిక, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా చారిత్రక సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిందని రాజా గుర్తు చేశారు. సభకు సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం స్వాగతం పలకగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్ మల్లేపల్లి ఆదిరెడ్డి, మాజీ ఎంఎల్ ఉజ్జని యాదగిరిరావు, సిపిఐ యాద్రాది భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కార్యదర్శులు, ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికపై ఆశీనులయ్యారు.సభలో పాల్గొన్న మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హజరయ్యారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, పశ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# రొమాంటిక్ దిల్ రూబా..

'క' ఘన విజయం తర్వాత కిరణ్ అబ్బవరం నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఎంటైర్టైనర్ 'దిల్ రూబా'. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. విశ్వ కరుణ్ దర్శకుడు. రవి, జోజో జోస్, రాకేష్‌రెడ్డి, సారెగమ నిర్మాతలు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేయనున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా టీజర్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. జనవరి 3న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నట్టు వారు తెలిపారు. 'క' విజయంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయని, దానికి తగ్గట్టే సినిమా ఉంటుందని మేకర్స్ చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: డానియేల్ విశ్వాస్, సంగీతం: సామ్ సీఎస్, నిర్మాణం: శివమ్ సెల్యులాయిడ్స్, ఏ యూడ్లీ ఫిల్మ్స్.



## బ్లూడ్రెస్‌లో వయ్యారాలు ఒలకబోస్తున్న శ్రద్ధా దాస్



# కృష్ణుడ్ని చూపించండి డైరెక్టర్‌గారూ..

'కల్కి 2898ఏడీ' సీక్వెల్ కోసం ప్రేక్షకులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు నాగ్‌అశ్విన్ చెప్పిన విశేషాలు ఆ సినిమాపై ఆసక్తిని మరింత పెంచేస్తున్నాయి. ఒకవేళ 'కల్కి' సీక్వెల్‌లో కృష్ణుని పాత్రను చూపించాలనుకుంటే.. మీరు ఏ హీరోని ఎంపిక చేస్తారు? అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. 'అసలు 'కల్కి' యూనివర్స్‌లో కృష్ణ పాత్రధారి ముఖాన్ని రివీల్ చేయకూడదనే నేను నిర్ణయించాను. ఒకవేళ పూర్తిస్థాయిలో కృష్ణుడ్ని చూపించాలనుకుంటే.. మహేష్‌బాబు అయితే కరెక్ట్. కృష్ణుడిగా ఆయన కనిపిస్తే అభిమానులు పండగ చేసుకుంటారు. టీజర్ రిలీజ్‌కు ముందే సినిమా ఆల్‌టైమ్ బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుంది. 'ఖలేజా'లో ఆయన పోషించిన దేవుడి తరహా పాత్ర అంటే నాకు చాలా ఇష్టం.' అని చెప్పారు నాగ్‌అశ్విన్. ఈ మాటలు విన్న అభిమానులు.. 'కృష్ణుడ్ని చూపించండి డైరెక్టర్‌గారూ.. కృష్ణుడు కనిపిస్తేనే బావుంటుంది.. మహేష్‌గారిని కూడా కలవండి..' అంటూ పోస్టులు పెట్టేస్తున్నారు.


# మాయలో పడిపోవాల్సిందే

'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్. ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.



# అమ్మ భయం అదే..

తాము సెలెబ్రిటీల వారసులమైనా.. సాధారణ పిల్లల్లాగే పెరిగామని చెబుతున్నది శృతి హాసన్. అందుకే.. పెద్ద ఇల్లు, చుట్టూ ఎన్నో కార్లు ఉన్నా.. వాటిని చూసి తామెప్పుడూ గర్వాన్ని ప్రదర్శించేవాళ్లం కాదని అంటున్నది. అగ్ర కథానాయకుడు కమల్‌హాసన్-సారిక దంపతుల గారాలపట్టి అయిన శృతి ఇటీవల ఒక ఆన్‌లైన్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన వ్యక్తిగత జీవితం, తన బాల్యంతోపాటు తల్లిదండ్రులు నేర్పించిన విలువల గురించి చెప్పుకొచ్చింది. 'చిన్నప్పటి నుంచే మా చుట్టూ క్రమశిక్షణతో కూడిన వాతావరణం ఉండేది. 'పాకెట్ మనీ' అనే కాన్సెప్ట్ మా ఇంట్లోనే లేదు. అన్నీ మేమే సంపాదించుకోవాలి. 'ఇంత పెద్ద ఇల్లు. ఇన్ని కార్లతో పిల్లలు చెడిపోతారు..' అని మా అమ్మ ఎప్పుడూ భయపడేది. అందుకే, మేమంటే ఎంత ప్రేమగా ఉండేదో.. అంతే కఠినంగా వ్యవహరించేది!' అంటూ చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా.. తన బాల్యంలో జరిగిన ఒక సరదా సంఘటననూ పంచుకున్నది.



# అలా పిలవకండి.. పవన్ అభిమానులకు 'ఓజీ' టీమ్ రిక్వెస్ట్

%ఖ్తుఖ్తుఅ ఖ్తుశ్రీఖ్తుఅ% ఎ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రీసెంట్‌గా తన అభిమానుల మీద అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుని శనివారం పవన్ కళ్యాణ్ పరామర్శించిన విషయం తెలిసిందే. అనంతరం మీడియాతో మాట్లాడుతుండగా.. అతని అభిమానులు ఓజీ.. ఓజీ.. ఓజీ.. సీఎం.. సీఎం అని పిలవడం మొదలుపెట్టారు. దీంతో అసహనానికి గురైన పవన్ కళ్యాన్.. అభిమానులను ఉద్దేశించి.. మీకు ఎక్కడ ఏం స్లోగన్ ఇవ్వాలో కూడా తెలియకపోతే ఎలా అయ్యా.. పక్కకి వెళ్లండి అంటూ అసహ్యించుకున్నాడు. దీంతో ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఈ విషయంపై తాజాగా ఓజీ టీం స్పందిస్తూ.. అభిమానులు ఓజీ అని పవన్‌ని పిలవద్దంటూ రిక్వెస్ట్ చేసింది.



# న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

## సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత

## డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం

## అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహారించాలని మెట్రో ఎండీ సూచించారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

## నగర పోలీస్ కమిషనర్ మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,అక్షిత ప్రతినిధి :**

కొత్త సంవత్సరానికి ఆహ్వానం, ప్రస్తుత సంవత్సరానికి వీడ్కోలు పలికే 31న రాత్రి నగరంలో ఆంక్షలు విదిస్తున్నట్లు పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకునే వారు పశ్చిమ బైపాస్ పైకి వెళ్లవద్దని స్పష్టం చేశారు. నగరంలోని బెంజ్ సర్కిల్ రెండు ఫ్లై ఓవర్లు, పీసీఆర్ వద్ద ఉన్న ఫ్లై ఓవర్, కనకదుర్గ ÷÷–ల ఓవర్‌ను పూర్తిగా మూసివేయనున్నట్లు ప్రకటనలో తెలిపారు. అలాగే ఎంజీ రోడ్డు. ఏలూరు రోడ్డు, బీఆర్జీఎస్ రహదారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల మేరకు... రహదారులపై అర్ధరాత్రి వేడుకల నిర్వహణపై నిషేధం విధించారు. రాత్రి 11 గంటల తర్వాత వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించ కూడదు. మద్యం తాగి వాహనాలు నడపకూడదు. గుంపులుగా రహదారులపైకి చేరి కేక్స్ కట్ చేయడం నిషేధం. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా ఉంటాయి. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలు చేసుకుంటూ ప్రమాదకర విన్యాసాలు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి. హెల్మెట్ లేకుంటే ప్రకాశం బ్యారేజీపైకి నో ఎంట్రీ. హెల్మెట్ లేకుండా వాహనదారులను ప్రకాశం బ్యారేజీ పైకి అనుమతించబోమని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ నిబంధన సోమవారం నుంచి అమలు చేస్తున్నట్టు ప్రకటించారు. హెల్మెట్ లేక అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

# రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

## జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమీందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ కృషి విశిష్టం

## జర్నలిస్టుల సొసైటీకి స్థలం కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పు దిగ్భ్రాంతికరం

## వాస్తవానికి దూరంగా ఉన్నత న్యాయస్థానం స్పందన

## నల్గొండ ప్రెస్ క్లబ్ మీట్ ది ప్రెస్‌లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం, ప్రగతికినల్గొండ ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సందర్భంలో సుప్రీంకోర్టు తీర్పు దిగ్భ్రాంతి కలిగించింది.. ఐఏఎస్, ఐపిఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమానంగా జర్నలిస్టులను చూడడం నివ్వెరపరిచిందన్నారు. దీనిపై న్యాయని పుణులతో సంప్రదిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లపై కమిటీ రిపోర్ట్ అందజేసిందని, హెల్త్ కార్డులపై భీమా కంపెనీలతో సంప్రదింపులు నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన మాట్లాడారు.

### జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీపై సుప్రీం కోర్టు తీర్పుపై :

గత పదేళ్లుగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇళ్లస్థలాల సమస్యను కొలిక్కి తీసుకువస్తున్న సందర్భంలో సుప్రీంకోర్టు తీర్పు దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దేశంలో ఐఏఎస్, స్టులను అలిండియా అధికారులతో సమానంగా చూడడం బాధాకరం. వాస్తవదూరంగా ఈ తీర్పు ఉంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేవలం జవహార్ లాల్ హౌజింగ్ సొసైటీకో, తెలంగాణకో సంబంధించినది కాదు.. ఇది భారతదేశం మొత్తానికి వర్తిస్తుంది. జర్నలిస్టు మిత్రులు ఇంకా అర్థం



ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేల సరసన జర్నలిస్టులను చేరుస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అందరినీ నివ్వెరపరిచింది. జర్నలిస్టులు ఏరకంగానే ఆ కోవలోకి వచ్చే పరిస్థితి లేదు. సుప్రీంకోర్టు అటువంటి వైఖరి తీసుకుంది అనేది ఇప్పటికీ అర్థం కావడం లేదు. ఐపిఎస్, ఐఏఎస్ అలిండియా అధికారులకు ఏ రాష్ట్రంలో పనిచేస్తున్నా ఒకే రీతిలో జీతభత్యాలు ఉంటాయి. అదే విధంగా పార్లమెంట్ సభ్యులకు దేశవ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎన్నికైనా.. ఒకే రీతిలో వేతనాలు ఉంటాయి. అలాగే ఎమ్మెల్యేలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన మేరకు అందరికీ ఒకే విధంగా వేతనాలు ఉంటాయి.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో న్యాయమూర్తులు అర్థం చేసుకోని అంశం ఒకటి ఉంది. ఈ దేశంలో జర్నలిస్టులు అందరికీ ఒకే విధంగా వేతనం అమలులో లేదు. జాతీయ స్థాయి పత్రికల్లో పనిచేసే వారికి, ప్రాంతీయ భాష పత్రికల్లో చేసే పాత్రికేయులకు, చిన్న, మధ్య పత్రికల్లో పనిచేసే వారికి వేతన వ్యత్యాసం చాలా ఉంది. పాకిస్తాన్ కంటే అధ్వాన్నంగా భారతదేశంలో పాత్రికేయులకు వేతనాలు అమలు తీరు ఉంది. 15 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసి అమలు జరపాలని ఇచ్చిన నోటిఫికేషన్.. కేవలం 22 శాతం జర్నలిస్టులకు, నాన్ జర్నలిస్టులకు మాత్రమే అమలు కావడం సిగ్గుచేటైన విషయం. అమలు చేయాల్సిన ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. అమలును చూడాల్సిన అంశాలను న్యాయస్థానాలు చొరవ చూపడం లేదు. అటువంటి న్యాయస్థానాలు జర్నలి చేసుకోవడం లేదు. ఈ తీర్పును కచ్చితంగా వ్యతిరేకించాలి. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదించాము. ఏ రకంగా ముందుకు వెళ్లాలి అనేదానిపై అడ్వకేట్ జనరల్ తో చర్చలు జరుగుతున్నాయి. సుప్రీం తీర్పు వాస్తవాలను ప్రతిభింభించేది కాదు.. వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని ఇచ్చింది కాదని బావిస్తున్నాము. ఈ తీర్పు ఎంతవరకు వర్తిస్తుంది అనేదానిపైనా న్యాయనిపుణులతో చర్చిస్తున్నాము. 16, 17 ఏళ్ల తర్వాత ఒక చీఫ్ జస్టిస్ ఇచ్చిన తీర్పుపై మరో చీఫ్ జస్టిస్ తీర్పు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. సొసైటీపై తీర్పు వెలువడిన వెంటనే రెండు సంవత్సరాల క్రితమే ప్రభుత్వం స్పందించి ఉంటే ఇటువంటి పరిస్థితి వచ్చేది కాదు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాకే దీనిపై ప్రభుత్వం స్పందించింది. జర్నలిస్టులకు ఇళ్ల సమస్య మీద విశ్లేషించిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.”

### అక్రిడిటేషన్ కార్డుల జారీ పై :

“గత ప్రభుత్వంలో రూపొందించిన నియమ నిబంధనలు న్యాయానికి వ్యతిరేకంగా ఉన్నాయని రెండు పర్యాయాలు హైకోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ నిబంధనలు రాజ్యాంగానికి, భావ స్వేచ్ఛకు వ్యతిరేకమని హైకోర్టు చెప్పింది. ఆ నిబంధనలు రామచంద్రమూర్తి కమిటీ ఇచ్చిన సిఫార్సులకు భిన్నంగా ఉన్నాయి. భాషా ప్రాతిపదికన అక్రిడిటేషన్ ల జారీలో తారతమ్యాలు చూపవద్దని, చిన్న పత్రికల పేరుతో తగ్గించడం భావప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకం అని కోర్టు వెల్లడించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పులను సవరించడానికి, ఉన్న సమస్యలను అర్థం చేసుకొని తాజా నిబంధనలు రూపొందించడానికి నెలన్నర కిందట ప్రభుత్వం స్పెషల్ కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఆరు సార్లు సమావేశమై ఒక నివేదికను ప్రభుత్వానికి (కమిషనర్ కు) అందజేసింది. ప్రభుత్వం దానిని ఆమోదిస్తే జనవరిలో కొత్త కార్డుల జారీకి చర్యలు ప్రారంభమవుతాయి.

### జర్నలిస్టులకు హెల్త్ కార్డుల జారీపై :

ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హాయాంలో జర్నలిస్టులు కొంత మేర భరిస్తే మూడు వంతులు ప్రభుత్వం భరించి హెల్త్ కార్డులు జారీ అయ్యాయి. గత ప్రభుత్వం ఉద్యోగులకు, జర్నలిస్టులకు కలిపి ఒకటే జీవో విడుదల చేసింది. దాని ప్రకారం 700 కోట్లపైన బిల్లులు పెండింగ్ ఉండడం వల్ల ప్రయివేటు కార్పోరేట్ ఆసుపత్రులు జర్నలిస్టులకు చికిత్స అందించేందుకు నిరాకరిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మీడియా అకాడమీ తరుపున ఒక ప్రతిపాదన చేశాము. గతంలో జర్నలిస్టుల నుంచి కొంత చెల్లించే విధానాన్ని తీసుకవస్తే బావుంటుందని పరిశీలిస్తున్నాము. 75 వేల మందికి హెల్త్ ఇన్సూరెన్స్ గురించి కంపెనీలతో సంప్రదిస్తున్నాము. ప్రీమీయం చెల్లించిన రోజు నుంచే అన్ని చికిత్సలు అందుబాటులో ఉండేలా ప్రయత్నిస్తున్నాము. గతంలో వివరాలు పరిశీలిస్తే.. దాదాపు 40 శాతం కంటే తక్కువ మంది వినియోగించుకున్నట్లు గుర్తించాం. మంత్రితో సంప్రదించాము. తుదిదశలో చర్చలు ఉన్నాయని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా తెలిపారు. ఇక జర్నలిస్టులపై దాడులపై ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందించిన శ్రీనివాస్ రెడ్డి.. రోజురోజుకు మీడియాపై దాడులు పెరుగుతున్నాయంటే జర్నలిస్టుల నడుమ నెలకొన్న అనైక్యతే కారణమని అభిప్రాయపడ్డారు. మీడియా యాజమాన్యాల పాలసీల పేరుతో జర్నలిస్టులు సైతం అన్యాయాలను ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నారని తెలిపారు. చాలా విషయాల్లో ప్రజలకు వాస్తవాలను సోషల్ మీడియా ద్వారానే తెలుస్తున్నాయని.. అయితే అక్కడ కూడా కొన్ని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నమాట వాస్తవమని అన్నారు. మీడియా అనేది కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయాల పరిధిలో ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం జర్నలిస్టులకు సంక్షేమం అందించడం వరకే పరిమితం అని తెలిపారు. అనంతరం మొదటిసారి ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ప్రెస్ క్లబ్ కార్యవర్గం శాలువతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి

## యువతకు ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బెట్టింగ్ యాప్‌లు ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయని టీజీఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ అన్నారు. కాసులకు కక్కుర్తిపడి వాటికి ప్రచారం చేయొద్దని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఆయన సూచించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు.'రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని.. ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో విడుదల చేసే వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలవుతున్నారు. బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్వలాభం కోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసం? సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివి. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థమని యువత గుర్తించాలి. స్వార్థ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి. ఇలాంటి సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండండి‘ అని సజ్జనార్ పేర్కొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 31 డిసెంబర్ 2024
పేజీలు : 8

## చర్చ లేదు.. ముగిసిన కౌన్సిల్ మీటింగ్



వార్త 8లో

# మిర్యాలగూడలో ఆపరేషన్ చబుత్ర

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి మిర్యాల గూడ పట్టణంలోని నాలుగు ప్రదేశాలలో అకస్మాత్తుగా తని ఖీలు చేసి కారణం లేకుండా ఆకారణంగా రోడ్డుపై తిరుగు తున్న 25 మోటార్ సైకిల్లు, 3 కార్లు, 2 ఆటో లను, 40 మ ంది వ్యక్తులను పట్టుకుని 18 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కుతీసుకొని వచ్చామని డిఎస్పి సోమవా రం తెలిపారు. వాహనాల డాక్యుమెంట్స్ పరిశీలించి సరైనా పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్య తీసుకుంటా మన్నారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మరొకసారి అర్ధరాత్రిల్లో రోడ్డుపై కనిపిస్తే కేసులు తప్పవని బైండోవర్లు కూడా చేస్తామని గట్టిగా హెచ్చరించి పంపించామన్నారు. ఆపరేషన్ లో మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, మిర్యా లగూడ టూ టౌన్, రూరల్, వేములపల్లి ఎస్ఐలు బి.రాం బాబు, పి.లోకేష్, డి.వెంకటేశ్వర్లులు వారి సిబ్బంది పాల్గొన్నారు.







## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

వార్త 8లో



## సిపిఐ నల్గొండ సభకు తరలిన సిపిఐ శ్రేణులు

వార్త 8లో

# ప్రశాంతంగా జరుపుకోవాలి

### డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని, రోడ్లపై, బహిరంగ ప్రదే శాల్లో నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు హెచ్చరించారు. సోమవారం స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన ...మిగతా 2లో

# రైతులకు అండగా నిలిచేది ఎర్రజెండా ఒక్కటే

- ఫార్మా రద్దుకు మీగొంతుకై ముఖ్యమంత్రికి వినిపించాము
- రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
- అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఫ్రీబస్సు తప్ప మరేది అమలుకు నోచుకోలేదు
- రాజ్యాంగ నిర్మాత ను అవమానించేందుకు బిజెపి కుట్రపన్నుతోంది
- హకీంపేట్ రైతుల తో సిపిఎం కార్యదర్శి మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం

వార్త 2లో






## గడ్డం జాన్ రెడ్డి భౌతిక దేహానికి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి

వార్త 8లో

# రైతులకు అండగా నిలిచేది ఎర్రజెండా ఒక్కటే

## ఫార్మా రద్దుకు మీగొంతుకై
## ముఖ్యమంత్రికి వినిపించాము
## రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
## అరెస్టు చేసిన రైతులను
## వెంటనే విడుదల చేయాలి
## కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఫ్రీబస్సు తప్ప
## మరేది అమలుకు నోచుకోలేదు
## రాజ్యాంగ నిర్మాత ను అవమానించేందుకు
## బిజెపి కుట్రపన్నుతోంది
## హకీంపేట్ రైతుల తో సిపిఎం కార్యదర్శి
## మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం



**కోడంగల్, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వ భూములు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుల భూములను తీసుకోరాదనీ సోమవారం హకీంపేట్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఫార్మా కంపనీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ అధికారులకు రైతులకు మధ్యజరిగిన ఘటనలో ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకోకుండా ఇక్కడి రైతులను అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో బంధించారనీ, కొంతమంది రైతులను విడుదల చేసి ఇంకొంతమంది రైతులను ఇంకా జైల్లో నే నిర్భందించారనీ, జైల్లో ఉన్న వారిని కూడా వెంటనే విడుదల చేసి, రైతుల పై కేసులు కొట్టివేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లఘుచర్ల ఘటన తర్వాత సిపిఎం వామపక్షాలు ఈప్రాంతంలో పర్యటించి వాస్తవాలను గ్రహించి, ముఖ్యమంత్రి తో చర్చలు జరిపిన అనంతరం ఫార్మా రద్దుకు ప్రభుత్వం అంగీకరించిందనీ, ఇది ప్రజలందరీ విజయంగా తెలిపారు. ఫార్మా రద్దు చేసిన ప్రభుత్వం మరుక్షణమే ఇండస్ట్రీయల్ కారిడార్ నెలకొల్పి ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ప్రాంతం అభివృద్ధి చేస్తామంటున్న ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు వ్యవసాయ యోగ్యమైన, ఏడాదికి రెండుపంటలు పండించే భూములు తీసుకోరాదనీ, కోడంగల్ లో సీలింగ్ భూమి 1156 ఎకరాలు ఉందని, అలాంటి భూములు వాడుకోవాలని అవసరమైతే ముఖ్యమంత్రి తో మరోసారి చర్చలు జరపడానికి వెనకాడబోమనీ స్పష్టం చేశారు. ఎక్కడ భూపోరాటాలు జరిగిన, ఎక్కడ పేదలకు భూపంపకాలు జరిగిన, ఎక్కడ భూమి అన్యాక్రాంతం జరిగిన అక్కడ ఎర్రజెండా ముందుంటదనీ, రైతుల పక్షాన నిలబడేందుకు ఎర్రజెండా లు ముందుంటాయనీ అన్నారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఎన్నెన్నో హామీలను ఇచ్చి,ప్రజలను మభ్యపెడుతూ, అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలిస్తామనీ హామీ ఇచ్చారనీ, ఏడాది గడిచిపోయింది కానీ నిరుద్యోగులకు రెండులక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, ఒక్క ఫ్రీ బస్సు తప్పా మరే హామీ అమలుకు నోచుకోలేదనీ ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగం వల్లనే దేశంలోని అన్ని వర్గాల వారికి విద్య, ఉద్యోగం, రిజర్వేషన్లు, స్వేచ్ఛ, సమానత్వం అందుతున్నాయనీ, భారత రాజ్యాంగం అందించిన హక్కుల వల్ల సమాజం చైతన్య మయ్యి, ప్రశ్నించే గొంతుకలుగా ఎదుతుంటే జీర్ణించుకోలేనీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేసేందుకు కుట్రపన్నుతుందనీ అన్నారు.మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానించారని,తక్షణమే ప్రధాన మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతునిచ్చామనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గద్దెదించేందుకు మరోపోరాటానికీ వెనకాడబోమనీ అన్నారు.

### సర్వేనంబర్ 252లో అక్రమ పట్టాలు తొలగించాలి

ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు హకీంపేట్ గ్రామంలోని లావునిపట్టా పట్టా సర్వేనంబర్ 252లో అక్రమ పట్టాలు ఉన్నాయని, అక్రమ పట్టాలు తొలగించాలని రైతులు తమ్మినేని వీరభద్రం కు వినతిపత్రం అందజేశారు. అక్రమ పట్టాలు తొలగించేందుకు, ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు రైతుల భూముల జోలికి వెళ్ళరాదనీ మరోసారి ముఖ్యమంత్రి ని కలిసి చర్చిస్తామని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ, నర్సింగ్ రావు, ఆర్.వెంకట్రాములు, గిరిజన వ్యవసాయ సంఘం నాయకులు శ్రీరాములు,మహబూబ్ నగర్, నారాయణ పేట, వికారాబాద్ జిల్లాల కార్యదర్శులు రాములు, గోపాల్, మైపాల్, సిపిఎం నాయకులు బుస్స చంద్రయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు సతీష్, అక్బర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం చేసిన శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తొర్రూర్ మండలం చెర్లపాలెం గ్రామంలో ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ప్రవీణను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జిల్లా టిఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస రెడ్డి వారిని ఇంటి వద్ద పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తమ తమ ఇళ్ళల్లో చేసుకోవాలని కోరారు. 31 రాత్రి నుండి 10 గంటల నుండి పోలీసులు వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. పూర్తి స్థాయిలో నిషేధిత డీజెలు వాడిన, మహిళల, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, అవాంచనీయ సంఘటనలుపాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. మిర్యాలగూడ సబ్ డివిజన్లో నేరాలు అదుపులో ఉన్నాయని డిఎస్పి తెలిపారు. సుమారు 91 ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం కేసులు నమోదు చేసి బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. 10 గంజాయి కేసులు, పేకాట 34 కేసులు నమోదు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నామని, ధనం కోసం హత్య ఒకటి, దోపిడీ 3, పగలు దొంగతనాలు 21, రాత్రి 38, సాధారణ పశువుల దొంగతనాలు 192 జరగగా వాటిలో సుమారు 5,51,75,000 రూపాయలు కొల్పోగా 2,99,68,600 రూపాయలు రికవరీ చేశామని, చీటింగ్ కేసులు 219 కేసులు, హత్యలు 11, హత్య యత్నం కేసులు14 నమోదు చేశామని తెలిపారు. మొత్తం 792 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. సమావేశంలో ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు కోట కరుణాకర్, పి. నాగార్జున, ఎస్ఐ శ్రీనివాస్ లున్నారు.

# గోల్డ్ కప్-2025 మిర్యాలగూడలో క్రికెట్ టోర్నీ

## టీసిఎ సౌత్ జోన్
## కో–ఆర్డినేటర్ కావలి వెంకన్న

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర క్రికెట్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే జనవరిలో రూరల్ క్రికెట్ ఆన్ గ్లోబల్ వికెట్ అనే నినాదంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025 క్రికెట్ టోర్నీ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ క్లియో స్పోర్ట్స్ ఏరేనా స్టేడియంలోనిర్వహించనున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ కో–ఆర్డినేటర్ కావలి వెంకన్న తెలిపారు. సోమవారం స్థానిక క్లియో స్పోర్ట్స్ స్టేడియంలో జరిగిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ హైదరాబాద్ తో సహా 32 జిల్లాలలో ఈసారి తెలంగాణ గోల్డ్ కప్ పేరుతో క్రికెట్ సంబరాలు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. విజేత జట్టుకు రూ. 50వేలు బహుమతి, ట్రోఫీ, రన్నరప్ జట్టుకు రూ.25 వేల నగదు, బహుమతి ట్రోఫీలు అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నీ నిర్వహణ కోసం నిర్వాహణ కమిటీ నిబంధనల మేరకు కొంత ఎంట్రీ ఫీజును నిర్ణయించామన్నారు. అవకాశాన్ని నల్గొండ జిల్లా క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో నిర్వాహకులు పోతుల నరేందర్, తీపరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కోచ్ రాజు, గౌరు రాజీవ్ లున్నారు. పూర్తి వివరాలకు కోసం సెల్ 9573377729,9989168171798933856 7,9666399982 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.



# హాస్టల్ విద్యార్థుల కంప్యూటర్ ప్రింటర్ మాయం చేసిన వార్డెన్ పై చర్య తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**





స్థానిక బాలికల ఎస్సీ వసతీ గృహంలో ప్రభుత్వం ఇచ్చిన కంప్యూటర్, ప్రింటర్, తరలించి మాయం చేసిన హాస్టల్ వార్డెన్ రాజాలు బాయిపై చర్య తీసుకోవాలని ఈ విషయంపై తగు విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ ను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి బాలికల వసతి గృహంకు అందజేసిన కంప్యూటర్లు, ప్రింటర్ సామాగ్రిని 12వ తేదీన కారులో ఇంటికి తరలించుకొని మాయం చేసి విద్యార్థులకు నాణ్యమైన అవకాశాలు అందకుండా చేస్తున్న వార్డెన్ పై అధికార యంత్రాంగం కఠినమైన చర్య తీసుకోవాలని అన్నారు. గతం నుండి విధులకు సక్రమంగా హాజరు కాకుండా హాస్టల్లో ఉన్న వస్తువులని వంట వస్తువులు విద్యార్థులకు ఇచ్చే వస్తువులు కూడా మోసుకెలుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలను విద్యార్థులకు అందకుండా చేస్తుందని ఆరోపించారు. స్థానికంగా ఉండకుండా విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్న ఎక్కువ చూపిస్తూ అవినీతికి పాల్పడుతుందని గతంలో వంట చేసే మిక్సీ కూడా తీసుకెళ్లిందని విద్యార్థులు చెప్పారని అన్నారు.వార్డెన్ ని వెంటనే సస్పెండ్ చేసి తగు విచారణ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మేకల శివ కుమార్,బత్తిని సందీప్ కుమార్, గట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ అనుమతుల సమస్యలను పరిష్కరించాలి..

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి ..**

గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో భవన నిర్మాణ అనుమతుల సమస్యలపై జిహెచ్ఎంసి సిసిపి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో భవన నిర్మాణ అనుమతులలో జ్యాప్యం జరుగుతున్నదని ఈ సమస్యను పరిగణనలోకి తీసుకుని భవన నిర్మాణ అనుమతులను త్వరగా ఇవ్వాలని వినతి పత్రం లో కోరినట్లు తెలిపారు, వినతి పత్రాన్ని సీసీపీ శ్రీనివాస్ పరిశీలించి భవన నిర్మాణ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు.

# మహోన్నత మానవతా మూర్తి దివంగత రతన్ టాటా మెమోరియల్ అవార్డుల ప్రదానం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

భారతీయ పారిశ్రామిక దిగ్గజం సేవ మూర్తి భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ రతన్ టాటా ని స్మరించుకొని అందించిన రతన్ టాటా మెమోరియల్ అవార్డు అందుకున్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఫిలిం ప్రొడ్యూసర్ బాబ్జి, సినీ హీరో శ్రీచరణ్ ఎంతోమంది పారిశ్రామికవేత్తలు, పాత్రికేయులు, సామాజిక సేవామూర్తులు, మానవతావాదులు, టాటా వీరాభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నుండి ప్రారంభం కావడం యావత్ తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన తెలంగాణ ఎడిటర్ దేవులపల్లి అమర్ , హైడ్రా పిఆర్ఓ వేణుగోపాల్ నాయుడు విచ్చేసి వివిధ రంగాలలో తమ సేవలు అందిస్తున్న సేవా తత్పరులను రతన్ టాటా మెమోరియల్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రతన్ టాటా మెమోరియల్ అవార్డు అందుకున్న వారిలో బేరి రామచందర్ యాదవ్ , హీరో హోమ్ ఫుడ్ సంస్థ తరఫున పి విజయ వర్మ , పారిశ్రామికవేత్త దంగేటి సత్యనారాయణ , దొరబాబు , గ్రామీణ నేచురల్స్ ప్రొప్రైటర్ రాజు, తిక్క రెడ్డి విష్ణుమూర్తి , మోడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శ్రీనివాస్ , సైన్స్ సొల్యూషన్స్ ఫౌండర్ మృత్యుంజయ గౌడ్, సినీ నటుడు చరణ్ నాయుడు , రమేష్ ల తో పాటు ఎంతోమంది చిరు వ్యాపారులు అవార్డులు తీసుకున్నారు. అనంతరం రతన్ టాటా మెమోరియల్ అవార్డు అందుకున్న రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రతి పారిశ్రామిక వాడల్లో ప్రధానమైన మార్కెట్ యార్డులో రతన్ టాటా విగ్రహాలను నెలకొల్పాలని కోరారు. రతన్ టాటా వచ్చే జయంతి నాటికి రతన్ టాటా విగ్రహాల ఏర్పాటుకు తమ వంతు సహాయం చేస్తానని తెలిపారు. రతన్ టాటా లాంటి మహోన్నతమైన వ్యక్తికి "భారతరత్న" ఇవ్వాలని కోరారు. తద్వారా భారతరత్న అవార్డుకే మరికొంత ప్రాధాన్యత సంతరించుకుంటుందని అభిప్రాయపడ్డారు భారతీయ పారిశ్రామిక దిగ్గజం, సేవ మూర్తి భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ రతన్ టాటా ని పురస్కరించుకొని ఈఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్స్ కల్చరల్ సొసైటీ" వ్యవస్థాపక అధ్యక్షుడు కలవకొలను శివరాం మాట్లాడుతూరతన్ టాటా కోట్లాది భారతీయ హృదయాలకు సీఈఓ అనే నినాదంతో నిర్వాహకుడు కే.శివరాం భావోద్వేకంతో రతన్ టాటా ని స్మరించుకున్నారు, ఈ నినాదం కేవలం నా ఒక్కడిదే కాదు యావత్ భారతీయుల అందరిదీ అని అన్నారు.




# ఘనంగా కొమ్మూరి అరుణ జన్మదిన వేడుకలు

**చేర్యాల డిసెంబర్ 30 అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సతీమణి కొమ్మూరి అరుణ జన్మదినాన్ని పురస్కరించుకొని, సోమవారం చేర్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేర్యాల మద్దూరు కొమురవెల్లి దూల్మిట్ట మండలాల మహిళా నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి- అరుణ లను సన్మానించి ఘనంగా వేడుకలను జరిపినారు. ఈ జన్మదినం వేడుకల్లో దాసరి కళావతి, తోళ్ల రాజేశ్వరి, వంగ జయ, విజయ, చల్ల లత రాజిరెడ్డి, సందిటి లక్ష్మి తదితర మహిళా నాయకులు మరియు పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, పి ఆగం రెడ్డి, తడక లింగం, అల్లం రవి, అందే నాని బాబు, రాములు శ్రీనివాస్ తదితర నాయకులు ఉన్నారు.



# జీవనోపాధి కోసం మాకు న్యాయం చేయాలి...





## షాపులను తొలగించొద్దని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేత ఆర్జీకే నాయకులు, చిరు వ్యాపారులు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార షాపులను తొలగించొద్దని సోమవారం గాజులరామారం సర్కిల్ మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... గత 13 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాల నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార షాపులను (డబ్బాలు) ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు తమ షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున అట్టి పనులను వెంటనే నిలిపివేసి అట్టి స్థలాలను తమకే చెందేవిదంగా కేటాయించి తమ చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని,లేదంటే తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు న్యాయం జరిగేవిదంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు గార్లపాటి ప్రభాకర్, ధర్మారపు అంజయ్య, చిరువ్యాపారులు భాన్స్వాడ వెంకటేష్, నాగభూషణం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో వాడే వస్తువులను స్థానిక తయారీదారులకి అవకాశాలు కల్పించాలి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం పాత బస్టాండ్ బ్రహ్మంగారి గుడిలో ఆవరణలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మారోజు అనంతచారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఇనుప (వెల్డింగ్ ),కర్ర పని,పనులు స్థానిక తయారీదారులకి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఇనుముతో లేదా కర్రతో తయారు చేయబడిన తలుపులు,దర్వాజలు, కిటికీలు,మొదలగు వాటికి సంబంధించిన పనులు స్థానిక తయారు చేయుచున్నటువంటి వారికి అప్పగించి



ప్రభుత్వం నిర్ణయించిన ధర తయారీదారుల ఖాతాలో జమ చేసేలా ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము స్థానికంగా చేతివృత్తులైన కమ్మర, వడ్రంగి,తయారీదారులకు కాకుండా కార్పొరేట్ సంస్థలకు ఈ తయారీని అప్పగించడం వల్ల స్థానికంగా చేతివృత్తుల పైన జీవిస్తున్నటువంటి కుటుంబాలకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నది కావున ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరుచున్నాము. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాంజోజు శ్రీనివాసాచారి, గంధమల్ల దశరథచారి, ఆకవరం శ్రీనివాసచారి, మారోజు రాఘవాచారి, శానగొండ శ్రవణ్ చారి, కన్నెకంటి ప్రభాకరా చారి, మారోజు వెంకన్న,ఆకవరపు ఉదయ్ కుమార్, చారి,చోల్లేటి నరేష్ చారి,గిన్నెల సాయికుమార్ చారి, పడకంటి నరసింహ చారి దేవర కొండ లక్ష్మీపతి,శానగొండ నాగరాజు,కూరెళ్ళ రామకృష్ణ, అక్కినపల్లి ఉపేంద్ర చారి, పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి

**ములుగు, అక్షిత బ్యూరో**

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు. 31 రాత్రి విస్తృతంగా తనిఖీలు నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలనిములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, ఈనెల 31న రాత్రి ములుగు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు.



# కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

రమణారెడ్డిమాట్లాడుతూ అయినా పూర్ గ్రామంలోని కబ్జాకు గురైన తాళ్లకుంట చెరువు సర్వే నంబర్ 81 లోని 11 ఎకరాల ఒక గుంట, భూమి కలదుఅని అన్నారు. చెరువుకు సంబంధించిన భూమిని కొంతమంది భూమిని ఆక్రమించుకున్నారని అన్నారు. గతంలో బతుకమ్మ పండుగకు బతుకమ్మలను చెరువులో వెయ్యకుండా మహిళలను ఇబ్బంది పెట్టారని అన్నారు. చెరువు భూమిని ఆక్రమిస్తున్నారని ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం వల్ల వారు వచ్చి సర్వే కోసం రెవెన్యూ అధికారులకు ఎం ఆర్ ఓ కు దరఖాస్తు చేశారని అన్నారు. ఎమ్మార్వో సర్వే కోసం సర్వేర్ను పంపడం లేదని అన్నారు. సర్వేయర్ ను తొందరగా గ్రామనికి పంపించి తాళ్లకుంట చెరువు భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందించడంజరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఇరుముడి మహా పాడిపూజ కు గత 16సంవత్సరాల నుండి అన్నదాన ప్రభువుగా జైన్ శ్రీరాం రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం కేంద్రం లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి సన్నిధానం లో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి మహాపాడి పూజ లో అన్నదాన వితరణ చేసిన జైన్ శ్రీరామ్ రెడ్డి. ఈ కార్యక్రమం లో అయ్యప్ప మాల దారులకు ఇరుముడి, ప్రత్యేక మహా పాడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఇరుముడి మహా పడిపూజలో గత 16 సంవత్సరాలుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన వితరణ చేయడం వల్ల చాలా ఆనందాన్ని కలిగిస్తుందని, అయ్యప్ప ఇరుముడి మహా పడిపూజ, అన్నదాన కార్యక్రమం, మానసిక తృప్తి నే కాకుండా, ప్రతి మానవుడు భక్తి మార్గం వైపు వెళ్లే సోపానంగా పనిచేస్తుందని, దీక్షా సమయంలో చేసే ప్రక్రియలు ఆరోగ్యాన్ని సమృద్ధిగా ఉంచుతాయని, ఆహారపు అలవాట్లు నియమాలు మారుతాయని అన్నదాన ప్రభువు జైన్ శ్రీరామ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో సుమారుగా 2000 వేల మంది అయ్యప్ప భక్తులు వివిధ గ్రామాల నుంచి పాల్గొన్ని ఈ కార్యక్రమాని విజయవంతం చేశారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

**అన్నదానం చేస్తే ఆకలి తీర్చుతుంది... అదే రక్తదానం చేస్తే ఒకరికి ప్రాణం నిలబెడుతుంది.**

**- పి.మల్లయ్య రామన్నపేట ఎస్ఐ.**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**





యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో గురు హాస్పటల్ సహకారంతో మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిర కార్యక్రమాన్ని స్థానిక రామన్నపేట ఎస్సై పి మల్లయ్య ప్రారంభించడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో దాదాపు 10 శాతం రక్త కొరతతో ఉన్నదని దానిని అధిగమించడానికి యువకులు రక్తదానం చేయుటకు ముందుకు రావాలని కోరారు దేశంలో ప్రతిరోజు 1200 కంటే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రాణాపాయ స్థితిలో వారికి రక్తం చేరే వేసే విధంగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని...అన్నదానం చేస్తే ఆకలి తీర్చుతుందని ... అలాగే రక్తదానం చేస్తే ఒకరికి ప్రాణం నిలబడుతుందని..రక్తదానం చేయడం వల్ల అనేక రోగాలు దూరం అవుతాయి అని ముఖ్యంగా గుండెపోటు , క్యాన్సర్ , రక్తపోటును తగ్గిస్తుందని మానసిక ఒత్తిడి తగ్గిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 40మంది రక్తదాతలుగా గురు హాస్పటల్ నందు డొనేట్ చేయడం జరిగింది గురు హాస్పిటల్ నిర్వాహకులు కళ్లెం సైదులు , వినయ్ , రాంప్రసాద్ , మాతృదేవోభవ పితృదేవోభవ వ్యవస్థాప అధ్యక్షులు కుర్మేటి నవీన్ కుమార్ , సామాజిక కార్యకర్తలు నోముల యాదగిరి , వేముల సైదులు , మేడి రాజు , ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

# కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వేపూరు తిరుపతమ్మ సుధీర్



**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

సూర్యాపేట జిల్లా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వేపూరు తిరుపమ్మ సుధీర్ ను నియామకం చేసినట్లు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి , ఎమ్మెల్యే పద్మావతి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతమ్మ సుదీర్ ఎన్నిక పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, పలు దళిత సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు-శాఖ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

## -పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ ఖమ్మం కమిషనరేట్ లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సున్నితమైన ప్రాంతాలలో పోలీసు పికెట్‌లతో పాటు మతపరమైన ప్రార్థనా స్థలాలు ప్రధాన రహదారులు సినిమా థియేటర్లు లకారం ట్యాంక్‌బండ్ వెలుగుమట్ల అర్బన్ పార్కు తదితర పబ్లిక్ పార్కుల్లో పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్ సెల్‌ఫోన్ డ్రైవింగ్ రాంగ్ సైడ్ డ్రైవింగ్ ట్రిపుల్ రైడింగ్ తగ్గించేందుకు ప్రధాన రహదారులపై వెహికల్ చెకింగ్ నిర్వహించాలని బాణసంచా పేల్చడాన్ని నిషేధించాలి పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు.నూతన సంవత్సర వేడుకల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సర మొదటి రోజు ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు బైక్స్ / కార్లను ఇస్తే అయా వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం మత్తు పదార్థాలు సేవించి నడపడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయంలో తల్లితండ్రులు అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలు తో పాటు ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కాబట్టి 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట తరువాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ ఉండే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దయచేసి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంటలోపు పూర్తిచేసుకుని ఇళ్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.పూర్తి శాంతియుత ఆహ్లాదకరమైన వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని సూచించారు.



# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**చేర్యాల డిసెంబర్ 30 అక్షిత ప్రతినిధి:**

ఎస్ఎఫ్ఐ 55 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు దర్శనం రమేష్, బోయిని మల్లేశం లు మాట్లాడుతూ1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందని, విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ, ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని




ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్, డివిజన్ నాయకులు తాడూరి విక్రం, గొర్రె మధు, మహేష్, అనిల్, ప్రశాంత్, రవీందర్, అఖిల్, సంజు తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపి అనుమతులు రద్దు చేయాలి

## కొత్తపల్లి శివకుమార్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి




**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా మోతే మండలం రావిపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎన్ఎంకెఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపి, అనుమతులు రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన చట్టాన్ని అడ్డుపెట్టుకొని దొడ్డిదారిలో ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఎన్.ఎం.కె ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు ఇచ్చారు అన్నారు. ఈ అనుమతులు అడ్డుపెట్టుకొని ఇప్పటికే 70% పని పూర్తి చేశారు అన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి పనిచేస్తుంటే రెండు సంవత్సరాల తర్వాత అక్కడ ఉన్న భూమి,నీరు,వాయు కాలుష్యమై సుమారు 20వేల మంది ప్రజలు చర్మ , శ్వాస కోశ, లంగ్స్, మెదడు,కిడ్నీ సంబంధిత వ్యాధులతో పాటు గర్భిణీ స్త్రీల గర్భస్రావం లాంటి అనేక ప్రాణాపాయ వ్యాధులకు బలవుతారు అన్నారు. ఈ విషయమై గత నెల 29 తారీకున కలెక్టర్ తెలియజేసి, ఈనెల 12 తారీఖున ఫ్యాక్టరీ ముందు దాని రద్దుకై అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేశాము అనారు. కానీ ఈరోజు వరకు ఎలాంటి స్పందన లేదు అందుకే వీలైనంత త్వరలో కలెక్టర్ స్పందించి దానిపైన ఎంక్వయిరీ కమిటీ వేసి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఆపి అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య, ప్రజా ఫ్రంట్ అధ్యక్షులు కోటయ్య, పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, శెట్టిగూడెం గ్రామ సర్పంచ్, పానుగంటి మల్లారెడ్డి, కూడలి గ్రామ సర్పంచ్ నరసింహారావు, మాజీ సర్పంచ్ సంగెం లింగయ్య, రైతులు కాకి పాపిరెడ్డి,రాచకొండ పరమేష్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పేర్ల నాగయ్య,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పార్టీ జిల్లా నాయకులు వాస పల్లయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులుచంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహయ కార్యదర్శి సంతోషి మాతా,టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పార్టీ డివిజన్ నాయకులు ఎస్కె సయ్యద్, పిడమర్తి లింగయ్య, చిత్తలూరి లింగయ్య,మాస్ లైన్ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం, మోహన్, మరియమ్మ, లక్ష్మి, శ్యామల, పావని, సత్తెమ్మ, మాలంబి,శేషగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆర్ కె ఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...!

**జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య...!!**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం... భవనంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను... జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య, సంఘ సభ్యుల చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కార్మికులంతా ఐక్యంగా ఉండి... నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకోవాలని వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో, రాగిరి మురళి, గర్నెపల్లి కేశవయ్య, ఎద్దు పుల్లయ్య, కుక్కుడాల పాండురంగం, రాగిరి సత్తయ్య, గంధ మల్ల నరేష్, సోషల్ మీడియా మండల ఇన్చార్జి అల్వాల్ రాజు, మల్లారెడ్డి, అలవాల నాగరాజ్, గుడ్ల మనోహర్, ఎద్దు హరీష్, పైసా బిక్షపతి, బాలరాజ్, అల్వాల గాలయ్య, గంధమల్ల జంపయ్య, అల్వాల ఉప్పలయ్య, రాగిరి శ్రీనివాస్, మోహన్, రంగారెడ్డి, మల్లేష్, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చలో నల్గొండకు తరలిన సీపీఐ నాయకులు




**చేర్యాల డిసెంబర్ 30 అక్షిత ప్రతినిధి:**

వందేళ్ల సుదీర్ఘమైన పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ దేనని, సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ 100 వసంతాల వేడుకల సందర్భంగా నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించే బహిరంగ సభకు చేర్యాల మండలం నుండి సీపీఐ నాయకులు వాహనాల్లో తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. నైజాంకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి, దోపిడీ నుంచి విముక్తి కోసం ఉద్యమాలు చేశారని, సీపీఐ నాయకత్వంలో మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. ఈ బహిరంగ సభలో భవిష్యత్తులో సీపీఐ బలోపేతం, పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సభకు తరలిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, డివిజన్ నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, గజ్జల సురేందర్, ఆరుట్ల లింగం, మల్లిగారి నర్సింహులు, కొమ్ముల విజయ, కొత్త మల్లయ్య, లక్ష్మణ్, సత్తయ్య, మహేష్, కనకయ్య తదితరులు ఉన్నారు.

# ప్రయాణికులకు ఆర్టీసీ ప్రయాణం ఎంతో సురక్షితం

**చేర్యాల డిసెంబర్ 30 అక్షిత ప్రతినిధి:**

ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రయాణికులకు ఎంతో సురక్షితమని ఆర్టీసీ విబిఒ జయేందర్ రెడ్డి మరియు ఐదవ వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్ అన్నారు. సోమవారం చేర్యాల పట్టణంలోని మనోచేతన వికలాంగుల కేంద్రంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో వారి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం వికలాంగులకు ఆర్టీసీ సౌజన్యంతో ఉచిత బస్ పాస్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత పాసుల మరియు వికలాంగులకు రాయితీపై బస్సు పాసులను మా యొక్క ప్రభుత్వము ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సహాయ సహకారాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. ప్రజలు వివాహాలకు మరియు శుభకార్యాలకు ఆర్టీసీని




వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డిసిసి కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తడక లింగం, అంబాల రాములుగౌడ్, యూత్ నాయకులు అల్లం రవి, రేకులపల్లి సాయి, మరియు మనో చేతన పర్యవేక్షకులు కాశెట్టి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీజ కు వినతి పత్రం

## -రాష్ట్ర ఉపాధ్యక్షులు దామళ్ల సత్యం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ శ్రీజ ను కలిసి కొత్త బస్టాండ్ దగ్గర రోడ్డు గుంతల గురించి మరియు కరుణగిరి చర్చి దగ్గర స్ట్రీట్ లైట్లు పెట్టాలని కరుణగిరి బ్రిడ్జి దాటిన తర్వాత రోడ్డుకు ఇరువైపులా చర్చి వరకు స్ట్రీట్ లైట్స్ పెట్టాలని కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దీనికి సనుకూలంగా స్పందించి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి రాయడం జరిగింది దీనిపై వెంటనే అధికారులు స్పందించి వెంటనే ఏర్పాటు చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని అంబేద్కర్ యువజన సంఘం కోరుతున్నది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దామళ్ల సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...!

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్నలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జనగామ మండల కేంద్రంలోని వీవర్స్ కాలనీకి చెందిన ఎన్. ప్రమీల, ప్రజాపాలన (ఇందిరమ్మ ఇల్లు) లో తన పేరును చేర్చి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. చౌడూరు గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన ఇనుముల నర్సయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ నాన్న సాధా బైనామా ద్వారా కొనుగోలు చేసిన 1-00 గుంటల భూమిని తన పేరు మీదకు మార్చి, ధరణిలో ఎక్కించి, ఆన్లైన్ లో నమోదు చేసి, పాసు బుక్ ఇప్పించుట కోసం దరఖాస్తు చేసియున్నారు. వెంకటాద్రిపేట గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన ఆవుల వెంకటయ్య, తన రెండున్నర ఎకరాల భూమికి పాస్ బుక్ మంజూరుకు ఆర్జీ ద్వారా కోరారు. జనగామ జిల్లా కేంద్రంలోని శివాలయం వీధికి చెందిన చందా లక్ష్మణ్ రావు, స్టేషన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న తన ఇంటిని అనుమతి లేకుండా రికార్డులో ఇంటి పేరు మార్చిన దాని గురించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రామచంద్రాపురం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన కె. నానాజీ, తన రెండు గుంటల భూమిలో ఇంటిని నిర్మించుకున్న క్రమంలో ఇంటి నంబర్ ఇవ్వకపోవడం గురించి అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (69) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి,





త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ.. అధికారులందరూ మండల ప్రత్యేక అధికారులుగా ఉన్నారని, ఈ మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 80 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన దరఖాస్తుల సర్వే ప్రక్రియను నిత్యం పర్యవేక్షిస్తూ, సర్వేయర్ లకు దరఖాస్తులను లక్ష్యాల వారీగా కేటాయించి, వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిఆర్డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, ఇతర వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 20 లోగా పెండింగ్ ఉపకార వేతన దరఖాస్తు ఫారాలు అందించాలి

## -జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోనీ ప్రభుత్వ ప్రైవేటు యూనివర్సిటీ ఇంజనీరింగ్ నర్సింగ్ కళాశాలలు 2017-18 నుండి 2023-24 సంవత్సరాల వరకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను జనవరి 20లోగా అందజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లో రెండవ అంతస్తులో ఉన్న జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను అందజేయాలని ట్యూషన్ ఫీజులకు సంబంధించి చాలా అప్లికేషన్లు నో-ఫీజు అని ఈ-పాస్ వెబ్ సైట్లో చూపించడం జరుగుచున్నదనీ కళాశాలల యాజమాన్యం వారు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో పియంయు సెంటర్ లో సంప్రదించి ఫీ-స్ట్రక్చర్ ను ఈ-పాస్ వెబ్ సైట్లో అప్డేట్ చేయించుకోవాలని ఫీజు స్ట్రక్చర్ ను అప్డేట్ చేయని కళాశాలలకు ట్యూషన్ ఫీజు రాకపోతే సంబంధిత కళాశాలల యాజమాన్యం వారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అట్టి వారిపై శాఖాపరమైన చర్యల కోసం పై అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని జి. జ్యోతి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉపాధి పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ఏపీడి శిరీష.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ఉపాధి పనుల నిర్వాహణ లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా ఏపీడీ శిరీష అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అధ్యక్షతన నిర్వహించిన 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి పనులపై 15వ విడత మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆమె మాట్లాడుతూ పనుల గుర్తింపు, కూలీల హాజరు, రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవీఎం ఆశారాణి, అంబుడ్మెన్స్ లచ్చిరాం నాయక్. వై. లింగారెడ్డి, ఎస్ఆర్పి సాంబశివచారి, అడిషనల్ ఎస్ఆర్పి సురేష్, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, డి ఆర్ పి లు, వీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే భర్త రఫ్ చేయాలి...!

## సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం రోజున జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లో సిపిఎం కార్యాలయం నుండి బచ్చన్నపేట ప్రధాన చౌరస్తా వరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ర్యాలీ... నిరసన... కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాతని అవమానించేలా వాక్యాలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనం అన్నారు. వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగం లోకి చెప్పించి అమలు చేయడానికి కుట్ర పన్నుతుందన్నారు. దేశంలో ప్రజల సంపాదన దోచిపెట్టి అదా నీ ఆస్తులు పెంచే పనిలో కేంద్ర ప్రభుత్వము ఉందని... ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని... ఈ విధానాలకు వ్యతిరేకంగా అలాగే అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని... కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఇంజ ఎల్లయ్య, బైరగోని బలరాములు, నాయకులు రామగళ్ల అశోక్, నరసింహస్వామి, బత్తుల చంద్రయ్య, కురుదుల సిద్దయ్య, ఇంజ నాగయ్య, మినలాపురం మల్లయ్య, మానేపల్లి నిర్మల, కర్రే మమత, కొమ్ము శిరీష, జంగిటి లక్ష్మి , పాకాల నవనీత, పికిలి భాగ్య, బొట్టు సుమలత, కస్తూరి కవిత, ఎల్లమ్మ, బూరెల దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ నల్గొండ సభకు తరలిన సిపిఐ శ్రేణులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

శతజయంతి ఉత్సవాలు నల్లగొండ ఎన్జీ కాలేజీలో జరిగే బహిరంగ సభకు మిర్యాలగూడ నుండీ సోమవారం సిపిఐ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. 100 సంవత్సరాల నుండి అనేక ఆటు పోట్లు తినుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దీర్ఘంగా 100 సంవత్సరాల సందర్భంగా నల్లగొండలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కేంద్ర, రాష్ట్ర జిల్లా నాయకత్వం హాజరై సిపిఐ భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని నూతన ఉత్తేజంతో ప్రజల్లోకి పోయి కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక చట్టాలను తీసుకొస్తున్న దానిని పూర్తిస్థాయిలో ఉపసంహరించుకునేంత వరకు సిపిఐ ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి సయీద్, సహాయ కార్యదర్శి రామలింగం, మహిళా సమాఖ్య నాయకులు దుర్గమ్మ, షమీం, రైతు సంఘం నాయకులు పద్మ, వెంకటయ్య దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న సమితి సభ్యులు శీలం సైదమ్మ ఎండి.రహీం, బంటు రేణుక, బంటు దేవివరప్రసాద్, ఎర్ర ప్రమీల, మచ్చ శైలజ, కట్టా ఇద్దయ్య, యాదగిరి పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

**మంగపేట ఎస్ఐ టివిఅర్ సూరి .**

**మంగపేట, అక్షిత న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంనూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి . వేడుకలను నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని మంగపేట ఎస్ఐ టివిఅర్ సూరి అన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించ బడుతాయని అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు



మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు టపాసులు డీజే లు నిషేధం

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దురహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దు ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం వేడుకలలో నిషేదిత డ్రగ్స్ గ%శీ%జాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందిబహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడతాం ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించి అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ సూరి అన్నారు.

# చర్చ లేదు.. ముగిసిన కౌన్సిల్ మీటింగ్

## మన్మోహన్ సింగ్ కు నివాళి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎజెండాపై చర్చ జరగకుండానే ముగిసింది. సోమవారం మున్సిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన సమావేశం ప్రారంభం కాగానే మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా 2 నిమిషాలు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం సమావేశ ఎజెండాలోని అంశాలను చర్చించి ఆమోదించాలని మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎండీ.ఇలియాస్ కోరారు. ఇదే ఆఖరు సమావేశమని మళ్లి చర్చించే అవకాశం లేదన్నారు. నాలుగేళ్లుగా అధికారంలో ఉండి మీరేం చేశారని కాంగ్రెస్ కౌన్సిలర్ ఎండీ.జాని క్రికెటర్ చెప్పడంతో బిఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశం నుండి వెళ్లి పోవడం, వెంటనే కాంగ్రెస్ కౌన్సిలర్లు కూడ సమావేశం నుండి వెళ్లిపోవడంతో చైర్మన్ భార్గవ్ వర్గం కాంగ్రెస్ కౌన్సిలర్లు సుమారు 12 మంది మాత్రమే ఉండటంతో ఎలాంటి చర్చ జరగకుండానే సమావేశం ముగిసింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండీయూసుఫ్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టీపిఓ సోమయ్య, టిపిఎస్ అంజయ్య, హెల్త్ అసిస్టెంట్ జాఫర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

## ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలో జెండా ఆవిష్కరణ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, జూనియర్ లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు న్యూమాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. పోరాటాల్లో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయిన నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్న కి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు, నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇప్పటికీ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ బురాన్ సమీర్ దత్తు కళ్యాణ్ కావ్య నాగ పుష్ప స్పందన కవిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గడ్డం జాన్ రెడ్డి భౌతిక దేహానికి నివాళు లర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**

మాడుగులపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ గడ్డం జాన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకు రోడ్ల భవనాల మరియు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం కుటుంబ సభ్యులను అన్నివేళలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. వారి వెంట తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, సంపత్ రెడ్డి,ఆరూరి నరేష్, ఎరుకలి వెంకన్న తదితరులు ఉన్నారు.

